# గతించని గతం




## గోపీచంద్

హుస్సేన్‌ఖాన్ ఆనాడే పాకిస్తాన్‌నుం
అతను హైదరాబాద్ సంస్థానం భా
ఆ సంస్థానం సైన్యంలో సిపాయిగా ప
ముందు కాశిం రజ్వీ నాయకత్వాన
చేశాడు. వారితో కలిసి కొన్ని దుండగ
పోలీసు యాక్షన్ పిదప, భారత ప్రభు
లతోపాటు తననుకూడా ఎక్కడ శిక్షి
పారిపోయాడు. తను మహమ్మదీయుడ
త్వం తనకు రక్షణ యివ్వకపోదనీ,
కల్పించకపోదనీ కూడా ఆశపడ్డాడు.
కానీ తీరా పాకిస్తాన్ వెళ్ళేటప్పు
చించినవారే లేరు. నాలుగు సంవత్స
చోట పండక, అల్లాడిపోయాడు.
మహమ్మదీయుల్లో కలవరం చల్లారిపో
వారు భారత ప్రభుత్వంమీద తిరుగుబా
ప్రభుత్వం కూడా వారిని మిగిలిన భా
ఉందని, వారు తమ భయాందోళనలు
మిగిలినవారితోపాటు నిర్విచారంగా
విన్నాడు. పాకిస్తాన్‌లో తనకు చోటు
ప్రయాణం కట్టాడు.
అతను రైలుదిగి హైదరాబాద
చిత్తుడై కాసేపు అలాగే నిలబడిపోయ
ఈ నాలుగు సంవత్సరాల్లో హై
పోయింది. అతమున్న రోజుల్లో హై
కాదు. రోడ్లమీద యింత మంది జన
రోడ్లమీద ఎదురు బెదురుగా కార్లు వె
మీద మనుష్యులు వెళ్తుండేవారు. ఎం
ద్దింగా వుండేది. ఇప్పుడు ఎక్కడ చూసి

హైదరాబాద్‌లో దిగాడు.
తదేశంలో విలీనం కాకముందు
స్తూ వుండేవాడు. విలీనానికి
రజాకార్ ఉద్యమంలో పని
కూడా చేశాడు. అందువల్ల
ం రజాకార్ ఉద్యమ నాయకు
దో అని భయపడి పాకిస్తాన్
కావడంవల్ల, పాకిస్తాన్ ప్రభు
భుక్తికి ఏదో ఒక ఆధారం

అక్కడ తన సంగతి ఆలో
లు పండినచోట తినక, తిన్న
నికి తగినట్లు హైదరాబాద్
ంది. తాను ఆశించినట్లుగా
ను లేవదీయలేదు. భారత
యులను చూచినట్లే చూస్తూ
కారణమైనవని తెలుసుకొని,
కాలం గడుపుతున్నారని
ని తెలుసుకొని హైదరాబాదు

పట్టణాన్ని చూచి, విభ్రమ
ం.
దాబాదు పూర్తిగా మారి
బాద్ ఇంత సందడిగా వుండేది
తిరుగుతూ వుండేవారు కాదు.
డేవి. రోడ్ల ప్రక్క, సైకిళ్ళ
మంది వెళ్తున్న పట్నం నిశ
వాడావిడే! గుంపులు గుంపు

లుగా రోడ్ల మధ్యే నడుస్తున్నారు మనుష్యులు. అది కూడా కేకలు పెట్టుకుంటూ – ఆ మనుష్యులు కూడా తన కంటికి అలవాటైన షేర్వాణి తొడుక్కుని, పైజామా వేసుకొని, టోపీలు ధరించిన మనుష్యులుకాదు. లాల్చీ తొడుక్కుని, బిళ్ళగోచి పెట్టుకుని, జరీ అంచు ఉత్తరియం వేసుకొని కేకలు పెట్టుకుంటూ వైముూ లేకుండా పరుగులెత్తే మనుష్యులు. వాళ్ళని చూస్తుంటే పరాయి దుండగీళ్ళు తన సొంత ఇంట్లో ప్రవేశించినట్లుగానే అప్పటికి బాధ కలిగింది హుస్సేన్ ఖాన్‌కి—ఇంతకుముందైతే కాఫిర్లు అని బిగ్గరగానే తిట్టేవాడు. ఇప్పుడు తనకా పౌరుషమూ లేదు, వోపికా లేదు.

ఈ నూతన దృశ్యంతో మనస్సులో రాజీపడి స్టేషన్‌రోడ్ నుంచి బయటికి నడిచాడు.

హైదరాబాద్‌కి అతనివూరు 20 మైళ్ళ దూరంలోవుంది. పది మైళ్ళ వరకూ బస్సువుంది. అక్కడినుంచి కాలినడకన వెళ్ళాలి.

అతనికి వున్నది ఒక ముసలి తల్లి. ఆమెకు ఏక సంతానం ఈ హుస్సేన్‌ఖాన్. ఆమె ఇంకా ఆ గ్రామంలోనే వుంది. ఖాన్ తను పాకిస్తాన్ వెళ్ళినప్పుడు, అక్కడ నిలదొక్కుకొని ఆమెనుకూడా తీసుకు వెళ్దాం అనుకున్నాడు. చివరికి అతను నిలదొక్కుకున్నదీ లేదు, ఆమెను తీసుకు వెళ్ళిందీ లేదు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఆమె సంగతులేమీ అతనికి తెలియటం లేదు.

తనవూరు వెళ్దామని బస్సుస్టాండ్ దగ్గరకు నడిచాడు హుస్సేన్ ఖాన్.

రోడ్లమీద వెళ్ళే కార్లలోనూ, ప్రక్కన వెళ్తున్న సైకిళ్ళమీదా మహమ్మదీయులు తమ పనులు మీద తాము వెళుతూ వుంటడం అతనికి ఆశ్చర్యం కలిగింది, ప్రభుత్వం మార్పిడివల్ల వీరెవ్వరి జీవితాలు కలత పడినట్లు లేదు. ఎటుతిరిగీ తనబోటి వారికి వచ్చిపడింది పెద్ద చిక్కు, తనెందుకు తెచ్చి పెట్టుకున్నట్టు ?

అతను వెళ్ళేటప్పటికి బస్సు సిద్ధంగా వుంది. బస్సు ఎక్కి తన గ్రామం బయలు దేరాడు. ఇంతవరకు తను ఎరిగినవాళ్ళు ఒకళ్ళూ

దీపావళి ప్రత్యేక కానుక



కనబడనందుకు ఆశ్చర్య పడ్డాడు హుస్సేన్ ఖాన్. ఇంత వరకు ఏ ఒక్కరూ తనను గుర్తించక పోవడం మరీ ఆశ్చర్యం కలిగించింది. పూర్వం ప్రతి బజార్లో నడుస్తుంటే తనని ఎవరో ఒకరు పేరుపెట్టి పిలుస్తూనే వుండేవారు. అదే భావంతో రైలు దిగగానే తనను ఎరిగిన వారు చాలామంది కనిపిస్తారను కున్నాడు హుస్సేన్ ఖాన్. వారిలో కొంత మంది తన విరోధులు కూడా వుండవచ్చు ననుకున్నాడు. వాళ్లు తనని ప్రభుత్వానికి పట్టి ఇస్తారేమోనని కూడా భయపడ్డాడు.

తీరా ఇప్పుడు చూస్తే తనను ఎరిగినవారు ఒక్కరూ కనపడలేదు. అసలు తన ఉనికిని గమనించిన వాళ్ళే లేరు. పూర్వం కారు డ్రైవర్లు తను కనుపించగానే సలాం కొట్టి ముందు సీట్లో ఎక్కించుకునేవారు. ప్రయాణీకులు కూడా తనకు భయపడుతూ చోటు చూపించేవారు.

ఇప్పుడదేమీ లేదు. అందరితోపాటు అనూ తోసుకుని బస్సు ఎక్కాడు. కొందరితోపాటు చోటు లేక నిలబడ్డాడు. అతని వూరికి దగ్గిర స్టాండులో బస్సుదిగి నడవనారంభించాడు.

అతని ఊరుకీ రోడ్డుకీ మధ్యన లింగాలగూడెం అనే ఊరు ఒకటి వుంది. ఆ ఊరి పరసర ప్రాంతాలకు జేరేప్పటికి చేలల్లో పని పాటలు చేసుకునేవారు బతకమ్మ పాట పాడటం వినిపించింది. ఆ పాట వింటూ అతను అలాగే నిలబడిపోయాడు. తను రజాకార్ వుద్యమంలో పనిచేసేటప్పుడు జరిగిన సంఘటన ఒకటి అతి భయంకర స్వరూపంలో అతనికి స్ఫురణకు వచ్చింది.

ఆ వూళ్ళో ఏదో కుట్ర జరుగుతుందని తాము ఆ వూరి మీదకు పట్ట పగలే దాడి చేశారు. అవి బతుకమ్మ పండుగ దినాలు. ఊళ్ళోవున్న ఆడవాళ్లు దేవాలయం ఎదుట బతకమ్మ పాటలు పాడుతూ ఉత్సవం చేసుకుంటున్నారు. వాళ్లు తమను చూచి నలుదిక్కులకూ పారిపోయారు. వాళ్ళకు బంధాలువేసి తీసుకురమ్మని అజ్ఞాపించాడు తమ కెప్టెన్.

అదే విధంగా ఆ ఆడవాళ్ళను తరిమి పట్టుకొని పెడ రెక్కలు విరిచి,కాళ్ళకు బంధాలువేసి తీసుకువచ్చి కెప్టెన్ ముందుంచారు, మిగిలిన వాళ్ళు.

"ఇంతకుముందు మీరు పాడుతున్న పాట నాకుబాగా నచ్చింది. మళ్ళీ పాడండి" అన్నాడు కెప్టెన్.

భయంతో వణికిపోతున్న ఆ ఆడవాళ్లు పాటను ఎత్తుకోబోయారు.

"అట్లా ఎవరిక్కావాలి? చీరలూ, రవికెలూ విప్పేసి పాడండి" అన్నాడు కేప్టెన్.

ఆడవాళ్లు గడగడలాడిపోతూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ నిల్చడ్డారు.

"అట్లా చూస్తారేం ?" అని చేతిలోవున్న కొరడా ఝళిపించారు కెప్టెన్.

ఆ ఆడవాళ్ళలో ఒకామె కెవ్వున కేకవేసి మూర్ఛపోయింది. ఏం జరిగినా వాళ్ళను భగవంతుడు కూడా ఈ రాక్షసుల బారి నుండి రక్షించలేడని ఆ వూళ్లో వాళ్ళందరికి తెలుసు.

"వూడదీయండీ, వాళ్ళకిలేనిసిగ్గు మనకేందే?" అన్నది అందులో ఒకావిడ కచ్చిగా.

అంతలో హుస్సేన్ ఖాన్ కళ్లు గుడిగోడ వెనుక దాక్కున్న ఒక అమ్మాయి మీద పడ్డాయి. ఆ అమ్మాయి వాళ్ళ కంటపడకుండా ఒక మూల నక్కివుంది. తప్పించుకు పారిపోవడానికి అవకాశం కోసం వెతుకుతూ వుంది. పదిహేను పద్ధెనిమిది ఏండ్ల కంటే ఎక్కువ వయస్సు వుండదు. హుస్సేన్ ఖాన్ తననుచూడటం ఆమె పసికట్టింది. ఇక అక్కడ వుండటం ప్రమాదం అనుకున్నది. గుడివెనక భాగానికి పరుగెత్తింది. హుస్సేన్ ఖాన్ కళ్లకు ఒక మెరుపు పరుగెత్తుతున్నట్లు అనిపించింది.

అతను వెంటబడ్డాడు. ఆమె గుడివెనకవున్న తోటలో గుడిసెలోనికి పరిగెత్తి తడిక మూసింది. హుస్సేన్ ఖాన్ తన్నుతో తడిక విరిగి పడింది. ఆమె రొప్పుతూ గుడిసెలో ఒకమూల నక్కివుంది.

"ఎవరు నువ్వు ?" అని గద్దించాడు. అక్కడేవున్న ఒక ముసలివాడు ఆ పిల్ల తండ్రి.

"నోరుముయ్" అన్నాడు హుస్సేన్ ఖాన్ ఆమె దగ్గరకు అడుగులు వేస్తూ.

"నా పిల్ల జోలికి వెళ్ళకు" అని అడ్డు వెళ్ళాడు ముసలివాడు.

కోపంగా ముసలివాణ్ణి వొక్క తోపు తోశాడు హుస్సేన్ ఖాన్. అతను గుడిసె గోడకు కొట్టుకుని కుప్పగా కూలబడ్డాడు.

హుస్సేన్ ఖాన్ ఆ పిల్ల చెయి పట్టుకున్నాడు. ఆ పిల్ల పెనుగులాడింది, కేకలు వేసింది. ఆ రాక్షస రాజ్యంలో ఆ పిల్ల మొర ఆలకించేదెవ్వరు ?

పెనుగులాడుతున్న ఆ పిల్ల చెంపమీద చెళ్ళున ఒక దెబ్బవేశాడు, నిర్విణ్ణురాలై నిలబడిన ఆమెను చేతుల మీదికి తీసుకుని ప్రక్క గదిలోకి నడిచాడు....

హుస్సేన్ ఖాన్ వెళ్ళిపోవడానికి ఉద్యుక్తుడవుతున్నాడు. ఆమె నిర్జీవంగా, కుక్కిమంచంలో పడివుంది. అతనినే రెప్పవాల్చకుండా తదేక ధ్యానంతో చూస్తూవుంది. అతను ఆమె వంకైనా చూడలేదు. ప్రక్కన ఉంచిన తుపాకీ తీసుకొని వెళ్ళిపోబోయాడు. ఆమె ఏమనుకున్నదో రివ్వున లేచి వచ్చి అతని పాదాల మీద వాలింది. ఎందుకా అని అతను ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. ఒక తాపు తన్ని వెళ్ళిపోయాడు.

బయట అపుడే కోలుకొంటున్న ఆ పిల్ల తండ్రి, "అమ్మా పార్వతీ ఎక్కడున్నావే ?" అంటున్నాడు. ఆ పిల్ల పేరు పార్వతి అని అప్పుడు తెలిసింది హుస్సేన్ ఖాన్‌కి.

ప్రక్క పొలాల్లోనుంచి వస్తున్న బతకమ్మ పాటవింటూ నుంచున్న హుస్సేన్ ఖాన్‌కి యీ ఊర్లోనే జరిగిన పై సంఘటన జ్ఞాపకం వచ్చింది. అతని ఒళ్ళు ఒక్కసారిగా జలదరించింది. ఆ సంఘటన జరిగిన తరువాత అతనీ వూరు రావడం యిదే మొదలు.

ఆ పిల్ల ఏమైందో తెలుసుకోవాలనిపించింది అతనికి. ఆమె గుడిసె వైపుకు నడిచాడు. అక్కడ గుడిసెలేదు. దూరముగా ఎవరో ఒక ముసలి సాయిబు మేకలను కాస్తున్నాడు. అక్కడకు అడుగులు వేశాడు హుస్సేన్ ఖాన్.

అతను దగ్గరకు వస్తూండటం పసిగట్టి ఆ ముసలిసాయిబు ప్రక్కన మేస్తున్న తల్లి మేక 'మే' అని అరిచింది. పాలు తాగుతున్న చంటి




మేకలు వులిక్కిపడి చూచినై. ముసలి యిబు సూర్యరశ్మికి చేతిని అడ్డం పెట్టుకుని అతని వైపుకి చూపులను డించాడు. అతని చంకలో వున్న చిన్న పిల్లవాడు క్రిందకు జార న ంభించాడు.

"ఇక్కడ ఒక గుడిసె వుండేది" న్నాడు హుస్సేన్ ఖాన్, ఆ ముసలి సాయిబు దగ్గరకు వెళ్ళి.

"అవును, వుండేది" అన్నాడు ము సాయిబాబు. ఒక్క క్షణం హుస్సేన్ ఖాన్‌ని నఖశిఖ పర్యంతం పరీక్షి చి "వుంటే ఏమంటావ్ ?" అన్నాడు జారిపోతున్న చంకలోని పిల్ల ణ్ణి సర్దుకుని....

"ఇప్పుడది లేదు." అన్నాడు హు స్సేన్ ఖాన్.

"అవును లేదు, ఎట్లా వుంటుంది ?" ని ప్రశ్నించాడు ఆ ముసలి సాయిబాబు.

"ఆ గుడిసెలో వుండేవాళ్ళు ఏమ య్యారో చెప్పగలవా ?"

"నువ్వెవరవు ?"

"నేను వాళ్ళను ఎరుగుదును. చూ పోదామని వచ్చాను ?"

"అదెట్లా జరుగుతుంది ? వాళ్ళు చచ్చిపోయారు" అన్నాడు ముసలి సాయిబాబు.

"చచ్చిపోయారా ?" అంటూ మికి గుచ్చుకు పోయాడు హుస్సేన్ ఖాన్.

"అవును బేటా, చచ్చిపోయారు" ని బలహీనమైన కళ్ళలోంచి ఉబికి వస్తున్న కన్నీరు తుడుచుకుంటూ " యా వూళ్ళోవున్న వాళ్ళంతా బద్మాషులు, రాక్షసి ముండా కొడుకుల ' అని బండబూతులు కూయ సాగాడు.

అతని బూతుల ఆవేశానికి చంకలో న్న పిల్లవాడు మెడ వాలే సుకుని కూర్చున్నాడు, మేకలు మేతమ ) చూస్తూ నిలబడినై. మేక పిల్లలు తల్లులను ఒరుసుకు నిలబడినై.

అవలే అనుభవాల తాకిడికి గుండె బలహీన పడిపోయి వున్న హుస్సేన్ ఖాన్ పార్వతీ, ఆమె తండ్రి రణించారని విని పూర్తిగా వీరై పోయాడు. వారి మరణానికి తను ార్వం చేసిన ఘోరకృత్యా నికి ఎక్కడో సంబంధం వుండి వుంటుందని అనిపించి "ఏం జరిదింది ? వాళ్ళు ఎట్లా మరణించారు ?" అని అడి డు.

"అవి రజాకార్ రోజులు బేటా ! రాక్షసి ముండా కొడుకులు యీ వూరిమీద పడి కనవడ్డ ఆడవాళ్ళ ల్లా చెరిచారు. వాళ్ళు పైకి ఇస్లాం మతాన్ని రక్షిస్తామని చెప్పేవాళ్ళు యిటువంటి ముండ పనులు చేస్తే, ముసల్మానులు రక్షింపబడతారా టా? అల్లా వీళ్ళను చూస్తూ వూరుకుంటాడా ? ముక్కల ముక్కల క్రింద నరికి పారెయ్యడూ ! అంతే జరిగింది బేటా ! అంతే జరిగింది !" అన్నాడా ముసలి సాయిబాబు, తల పైకెత్తి ఆకాశంలోకి చూస్తూ.

తిరగబడుతున్న మనస్సును చి బట్టుకొని వింటూ నుంచు న్నాడు హుస్సేన్ ఖాన్. ముసలి సాయి బు చూపును అతని వైపుకి త్రిప్పి.

"అందులో ఒక సైతాన్ నా కొడ కు వున్నాడు బేటా, వాడు పార్వతమ్మని ఎట్లా చూశాడో చూశాడు ఆ పిల్లని తరిమి తరిమి పట్టు కొని బలాత్కరించాడు బేటా....బేటా పిల్ల ఎటువంటిదనుకున్నావు? ఒకళ్ళ జోలికి వచ్చేది కాదు. ఒకళ్ళని క మాట అనేది కాదు, యీ చుట్టుపట్ల అటువంటి పిల్ల లేదనుకో. అ వంటిని పిల్లని చెరిచి యీ సైతాన్ ముండాకొడుకులు ఇస్లాం తాన్ని రక్షిస్తారట. ఇస్లాం మతాన్ని" అని వండ్లు పటపట కొరికా

"తరువాత ఏం జరిగింది దాదా తలవంచుకుని హీనస్వరంతో అడిగాడు హుస్సేన్ ఖాన్.

"ఇంకా జరిగేదేముంది బేటా ? సైతాన్ ముండాకొడుకులు వూళ్ళోవాళ్ళ నెత్తురు రాముకుని తవ ర్ని తాము వెళ్ళిపోయారు. తన కూతురికి జరిగిన ఘోర పరాభవం ి పార్వతమ్మ తండ్రి గుండె పగిలి అప్పుడే చచ్చిపోయాడు. వూళ్లోవు హిందువులు పార్వతమ్మని వెలివేశారు. బేటా, వింటున్నావా ? ఒ ళ్ళు కూడా ఆ పిల్లని పని లోకి పిలిచేవాళ్ళుకారు–వింటున్నావా బేటా ? ఆ రజాకార్లు వచ్చి ప్పుడు గాజులు తొడుక్కుని యిండ్లలో కూర్చున్న యీ పిరికి నాయాళ్ళు, ఆడవాళ్ళ మానాన్ని కాపాడడానికి ఒక్కవేలు కూడా కదల్చని యీ పిరికినాయాళ్ళు ఆ పిల్లని వెలివేశారు బేటా. ఆ పిల్ల చెడిపోయిందని, ఎటువంటి సహాయం చేయకూడదని నిర్ణయించు కున్నారు. ఆ పిల్లని పలకరించిన వాళ్ళని కూడా వెలివేస్తామని బెదిరించారు. అప్పుడు ఇంత గ్రామం వుందా! యీ గ్రామంలో ఒక్కడు కూడా మీరు చేసేది తప్పు అని చెప్పినవాడు లేడు బేటా ! వీడు యీ ముసలివాడు నీ దాదా .... వీడొక్కడే ఆ మాట అన్నాడు. "ఆ పిల్లని నా యింట్లో పెట్టుకుంటాను, మీరు చేసుకునే దేమిటో చేసుకోండి" అన్నాను. యీ ముసలి దాదా మాటకు ఆ పిరికి నాయాళ్ళల్లో ఒక్కడు ఎదురు చెప్పాడా ? నా చేతిలో దుడ్డుకర్ర చూచి ఎవ్వరి దారిన వాళ్ళు చూసుకొన్నారు. అప్పటి నుంచి పార్వతమ్మను నేనే సాకాను బేటా. వూర్లోవాళ్ళు నా జోలికివస్తే ఒట్టు. ఒక్కళ్ళు ఒక్క మాటంటే ఒట్టు" అన్నాడు ముసలి సాయిబాబు. "నా జోలికి నా మీద దయదలచి వదలి పెట్టారను కుంటున్నావేమో. నా జోలికి వస్తే ఏం జరుగుతుందో వాళ్ళకి తెలుసు. యీ దుడ్డుకర్రకు ఒక్కొక్కడ్ని బలి యిచ్చేవాణ్ణి". అని చేతిలో వున్న కర్ర పైకెత్తి హుస్సేన్ ఖాన్‌కి చూపించాడు.

వెంటనే కర్రను జారవిడచి "నా దగ్గర ఎంత బలం వుండి ఏం లాభం బేటా? నా బిడ్డ పార్వతమ్మను బతికించుకో లేక పోయాను" అని భుజం మీదవున్న ఎర్రగళ్ళ తువాలుతో కండ్లు తుడుచు కున్నాడు.

ఇవన్నీ వింటున్న హుస్సేన్ ఖాన్‌కి మతి చలించి నంత పనైంది "పార్వతమ్మ ఏమైంది దాదా?" అని అడిగాడు.

"ఈ బిడ్డను కని, నా కప్పగించి చచ్చిపోయింది బేటా," అన్నాడు ముసలి సాయిబాబు, చంకన వున్న పిల్లవాణ్ణి చూపుతూ, "చూడు బేటా, పార్వతమ్మ అంటే ఏటువంటి దనుకున్నావ్? ఆ కసాయి వాడు ఆమె కడుపులో చిచ్చు పెట్టి పోయినా వాడిని ఒక్క మాట కూడా అనేది కాదు. నాకు కోపం వచ్చి ఆ బద్మాష్‌ని ఎప్పుడన్నా, ఏమన్నా అననిచ్చేది కాదు. చచ్చి ఎక్కడుందో? నా వరాల తల్లి చచ్చేదాక ఆ బద్మాష్‌నే తన భర్తగా తలచుకుంటూ వుండేది. చచ్చి పోయిటప్పుడు నన్ను తన మంచం దగ్గిరకు పిలిచి ఏమన్నదో తెలుసా బేటా?" అని అడిగాడు.

"ఏమన్నది దాదా?"

"ఆయనెప్పుడో ఒకప్పుడు తిరిగి వస్తాడు. ఆయన తిరిగి వచ్చి నప్పుడు ఈ పిల్లవాడు నీ పిల్లవాడే అని చెప్పి ఆయనకు వప్పగించు బాబా అన్నది" అని పసిపిల్ల వాడి మల్లే బిగ్గరగా రోదించాడా ముసలి సాయిబాబు.



"అయితే ఈ పిల్లవాడు........" ఏమో అడగబోయి కంఠం రుద్ధం అయి వూరుకున్నాడు హుస్సేన్ ఖాన్.

"అవును బేటా, ఆ పాపిష్టి వెధవకు పుట్టినవాడు?! అయితే వాడి గుణం ఒక్కటి లేదు. అన్నీ ఆ బంగారు తల్లి గుణాలే" అని సమాధానం చెప్పాడు ముసలి సాయిబు.

హుస్సేన్ ఖాన్ తల గిర్రున తిరిగిం కాళ్ళు వణికినై, తూలి ప్రక్కన వున్న చెట్టు పట్టుకున్నాడు. ట్టూవున్న ప్రకృతి అంతా గిర్రున తిరుగుతున్నట్టు అనిపించింది అ కి.

ఆనాడు త్రాగి మదోన్మత్తుడై ప చేశాడు. ఆనాడు తాను చేసిన పని ఈ నాటి వరకూ అతనికి జ్ఞాపకం లేదు. ఆనాటి పనికి ఇన్ని విషమ ఫలితాలు ఉంటాయని అతను ఏ డూ వూహించుకోలేదు.

ముసలి సాయిబు చంకలో వున్న తన కొడుకుని తేరిపార చూశాడు హుస్సేన్ ఖాన్, అతని చంక నిర్విచారంగా కూర్చుని వేలు చీకుతున్నాడు. తన కొడుకు. తన తల్లి ఎంత మంచిదో, తన తండ్రి ఎంత కిరాతకుడో ఆ పసివాడికి తెలియదు.

ఆ పసివాణ్ణి చూడగానే పార్వతి ఆకారం స్ఫురణకు వచ్చింది. హుస్సేన్ ఖాన్ కి ఆ పిల్లవాడిది ముసలి సాయిబు చెప్పినట్లు గుణాలే కాక, ఆకారం కూడా తల్లి దే.

ఎక్కడ నుంచి పెల్లగిల్లి వచ్చిందో కరకు వారిన హుస్సేన్ ఖాన్ మనస్సులో నుంచి జీవి! ఆపుకుందామన్నా, ఆగకుండా పొరలి వచ్చిన కన్నీటిలో అతని ఎదురురొమ్ము తడిసి ముద్దయింది.

"దాదా?"

"ఏం బేటా?"

"ఒకవేళ ఆ పిల్లవాడి తండ్రి తిరిగి వచ్చి నా బిడ్డను నాకిమ్మంటే ఇస్తావా?" అని అడిగాడు.

"ఇవ్వను. నా బొందిలో ప్రాణం ఉండగా ఇవ్వను," అన్నాడు ముసలి సాయిబు, ఆగ్రహంతో చిందులు తొక్కుతూ, "ఆ బద్మాష్ కి నా మనుమడిని ఇస్తానా? ఆ కసాయివాడు ఆకలైతే ఈ బిడ్డను కోసుకుని తింటాడు. పార్వతమ్మకేం తెలుసు? నల్లనివన్నీ నీళ్ళూ, తెల్లనివన్నీ పాలూ అనుకుంది ఆ బిడ్డ. మనుష్యుల సంగతి నాకు తెలుసు. ఈ మనుష్యులమధ్య చూడు నా వెంట్రుకలు ఎట్లా తెల్లబడవో! ఈ మనుషుల్లో సైతానులు వున్నారు, బేటా సైతానులు వున్నారు. అంత దుర్మార్గం చేసిపోయిన ఆ బద్మాష్ నా కళ్ళబడితే ప్రాణముతో వదిలి పెడతానా? ముక్కలు ముక్కలు చేసి కాకులకీ, గద్దలకీ వెయ్యక పోతే, వీడు ముసల్మాను బిడ్డకాదు" అన్నాడు.

హుస్సేన్ ఖాన్ కాసేపు ఆలోచేస్తూ నిలబడ్డాడు. దాదాకు తన మీద అంత కోపం వుండటం అతనికి సంతృప్తినే ఇచ్చింది. ఒక్కక్షణం పార్వతమ్మ బలికి కారణమైన బద్మాష్ ని నేనే అని చెప్పివేద్దామని పించింది. కానీ ధైర్యం లేకపోయింది. దాదా అన్నంతపనీ చెయ్యగలి గిన సాహసుడని అతను గ్రహించాడు. మాట్లాడకుండా బిడ్డకోసం చేతులు చాచాడు. పిల్లవాడు దాదా చంకకు కరుచుకున్నాడు, బిత్తర చూపులు చూస్తూ.

ముసలి సాయిబు ఆమాటా ఈమాటా చెప్పి భయం తీర్చి పిల్లవాణ్ణి హుస్సేన్ కి అందించాడు. హుస్సేన్ ఖాన్ బిడ్డని చేతుల్లోకి తీసుకున్నాడు. కాని అతనికి ఎత్తుకోవడం చేతకాలేదు. పిల్లవాడు దాదా వైపుకే చేతులెత్తి ఏడ్చాడు.

దాదా నవ్వుతూ, "నా దగ్గర తప్ప ఇంకెవ్వరి దగ్గరా వుండడు బేటా" అని చెప్పి పిల్లవాణ్ణి తీసుకుని చంకన వేసుకున్నాడు.

హుస్సేన్ ఖాన్ కి కన్నీరు మున్నీరుగా ప్రవహించింది. ఇక అక్కడ వుండటమే కష్టమనిపించింది. తానెవ్వరో చెప్పుకోవడంవల్ల వచ్చే లాభం లేదనుకున్నాడు. ఎలా వచ్చాడో అలాగే నిష్క్రమించడం మంచిదనుకున్నాడు. అతనికి అప్పటికి జేబులో వున్నది పది రూపాయలు. ఆ పది రూపాయలు బయటికి తీసి పిల్లవాడికి ఏమన్నా కొనిపెట్టు దాదా," అని ముసలి సాయిబుకి ఇవ్వబోయాడు.

ముసలి సాయిబు తీసుకోలేదు. "నా కెందుకు డబ్బు బేటా? నేను బతికి వున్నంతకాలం నా బిడ్డకు ఏలోటూ రాదు". నేను చచ్చిం తర్వాత ఈ మేకలమందంతా వీడిదే - నాకుమల్లే నే వాటిని కాస్తూ బతుకుతాడు బేటా" అన్నాడు.

ముసలి సాయిబు డబ్బు తీసుకుంటే హుస్సేన్ ఖాన్ మనస్సు కొంత కుదుటపడేది. ఆ నిర్భాగ్యుడు ఇందుకు కూడా నోచుకోలేదు.

ముసలి సాయిబు చంకలో వున్న కొడుకుని కాసేపు రెప్ప వాల్చకుండా చూచి కన్నీరు తుడుచుకొని, శోకం దిగమ్రింగి గుప్పెట్లో వున్న పదిరూపాయల నోట్లు తనకు తెలియకుండానే గట్టిగా నలుపుతూ బయల్దేరాడు హుస్సేన్ ఖాన్.

"ఎక్కడికి బేటా!" అని అడిగాడు ముసలి సాయిబు.

"వూరిపేరు చెప్పి అక్కడ తన తల్లి వుందనీ, ఆమెను చూడటానికి వెళ్తున్నా"నని చెప్పి వెనుదిరిగి చూడకుండా ముందుకు అడుగు వేశాడు హుస్సేన్ ఖాన్.

"అప్పుడప్పుడు వచ్చిపోతూ వుండు బేటా" అని వెనకనుంచి కేక వేసి చెప్పాడు ముసలి సాయిబు.

"తప్పకుండా వస్తాను దాదా" అని వెనుతిరిగి చూడకుండానే సమాధానం చెప్పి ముందుకు నడిచాడు హుస్సేన్.

o o o o

హుస్సేన్ ఖాన్ తన తల్లి వున్న గ్రామం వెళ్ళేటప్పటికి ప్రొద్దు వాటారింది. ఆ గ్రామంలో హిందువుల సంఖ్యకంటే మహమ్మదీయుల సంఖ్య చాలా తక్కువ. అయినప్పటికీ అతను వున్న రోజుల్లో పెత్తనం మహమ్మదీయుల చేతుల్లోనే వుండేది. హిందువులు భయంతో వొదిగి వొదిగి బ్రతుకుతుండేవారు. ఆ వున్న మహమ్మదీయుల్లో ఎక్కువమంది హుస్సేన్ ఖాన్ కి బంధువులే....మహమ్మదీయుల ఇండ్లు వూరి మొగదల్లో వున్నాయి.

"వూరుచేరేలోపున ఒకరిద్దరు రైతులు హుస్సేన్ ఖాన్ కి తగిలారు గానీ వారు అతనిని గుర్తుపట్టలేదు. అతనుకూడా వారికి పలకరించలేదు. అతను సరాసరి తన తల్లి వుండే ఇంటికి వెళ్ళాడు. ఆ యిల్లు తాళం వేసి వుంది. అక్కడినుంచి దగ్గరే వున్న తన బంధువుల ఇంటికి వెళ్ళాడు. ఆ ఇంటి యజమాని కూడా మొదట్లో అతనిని గుర్తు పట్టలేదు. అతనే- తనకు తాను ఎరుకపరచుకున్నాడు. అతని పేరు వినేటప్పటికి ఆ యింటి

యజమాని భయపడటం అతను గమనించా . ఎందుకు భయపడు తున్నానో మాత్రం అతనికి అర్థం కాలేదు.

"అమ్మ ఎక్కడుంది?" అని అడిగాడు హ స్సేన్ ఖాన్.

ఈ ప్రశ్నకు ఆ యింటి యజమాని ఒణికి తూ "మేము ఆమెకు ఏ లోటూ చెయ్యలేదు ఖాన్ జీ" అన్నాడు.

"లోటు చేశారని నేను అనడంలేదు. మె ఎక్కడుంది అని అడుగుతున్నాను" అన్నాడు హుస్సేన్ ఖాన్.

"బతికినన్నాళ్ళు మేము ఆమెను బా నే చూశాం ఖాన్ జీ" అన్నాడు ఇంటి యజమాని గాద్గదికంగా.

షేక్ హుస్సేన్ ఖాన్ తలమీద పిడుగు పడినట్లం ంది. "అమ్మ లేదా?" అని బిగ్గరగా అరచి అడిగాడు.

"లేదు. ఆమె మరణించి ఇప్పటికి దాదా నెల కావచ్చింది" అన్నాడతను.

ఈ వార్త విని షేక్ హుస్సేన్ ఖాన్ హ సుడై గోడకు జేరగిల బడ్డాడు. తన చెవులను తానే నమ్మలేక, " మ్మ మరణించిందా? అమ్మ మరణించిందా?" అని గొణుక్కున్నా . అట్టా ఎన్నోసార్లు గొణుక్కుంటేగాని ఆ వర్తమానం నమ్మలేకపో యాడు.

అతను తనకే ప్రపంచంలో వున్నది అమ్మ క్కతే అనుకున్నాడు. అమ్మకోసం కాకపోతే అతను భారతదేశం ి వచ్చేవాడుకాదు. పాకిస్తాన్‌లోనే నిరభ్యంతరంగా మరణించే ు. అతనికి అమ్మను ఒకసారి చూడాలనిపించింది. ఆ అమ్మ ఇప్పుడ లేదు "అమ్మా, నీ అంతిమ ఘడియలకు నీ దగ్గర లేకుండాపోయాను" ని విలపించాడు.

"ఏడ్చి ఏం లాభం?" అని శాంతి వచనా పలికాడు. ఆ ఇంటి యజమాని. "రోజులు బాగాలేవు ఖాన్ జీ! ను వచ్చావని తెలిస్తే నిన్ను అరెస్టు చెయ్యగలరు. మమ్ములను జ ం చెయ్యగలరు. ఈ గ్రామం విడిచి నువ్వు ఎంత తొందరగా వెళ్ళిపోతే ంతమంచిది ఖాన్ జీ."

"ఎక్కడికి వెళ్ళను?" అని అడిగాతు హుసే ేఖాన్.

"ఎక్కడికో వొక అక్కడకి. "నీ ఇష్టం ్చిన చోటుకి" అని తొందర పెట్టాడు యింటి యజమాని.

హుస్సేన్ ఖాన్ సహజంగా అభిమానం, ౌర్యం గలవాడు. కాని ఏమయినదో, అబలకుమల్లే ఏడుస్తూ, " ళ్తాను" అన్నాడు, కాని వెళ్ళేముందు తన తల్లి సంగతులు అన్నీ తెలుసుకోవాలనిపించింది. అడిగాడు. అతని బంధువు ఆకును అందకు డా, పోకను పొంద కుండా చెప్పాడు. చీటికీ మాటికీ, "మాకు చే ైనదంతా మేము చేశాము. ఖాన్ జీ" అంటూ వచ్చాడు.

అతనా మాట అన్నిసార్లు అంటూ ంటే హుస్సేన్ ఖాన్‌కి నిజంగా అనుమానం వచ్చింది. అనుమానపడి మా ం చేసేది ఏముంది?

"అమ్మ నాకేమయినా చెప్పి వెళ్ళిందా?" అడిగాడు.

"లేదు."

"నా సంగతి ఏమయినా అడిగిందా?"

"ఒకటి రెండుసార్లు అబ్బాయి సంగతేమై తెలిసిందా? ఎప్పుడొస్తాడో? ఏమన్నా కనుక్కున్నారా? అని అ ంది. కాని "ఎవ్వరిని అడేగటట్టు ఖాన్ జీ? అక్కడికీ వకసారి హైదరా ాదు వెళ్ళి కనుక్కున్నాం. పాకిస్తాన్ వెళ్ళవని తప్ప నువ్వెక్కడుం ఎవ్వరికీ తెలియదు. ఇంకేం చెయ్యాం? నిజం సంగతి మీ అమ్మకు చెప్పి ఎక్కడ గుండెపగిలి చచ్చిపోతుందో అని, నీ సంగతి కనుక్కోగలిగా నీ, సురక్షితంగానే వున్నావనీ, కొద్దిరోజుల్లో రావచ్చనీ చెపుతూ వచ్చా . నువ్వు వచ్చేదాకా నయినా బతికి వుంటే నీకూ బాగుండేది, ఆమెకూ ాగుండేది."

"అం నేను తిరిగి వస్తే తన చివరి మాటలుగ చెప్పవలసిందని ఏమీ అనలేదా?"

"లేదు" అని, కొంతసేపు ఆలోచించి " నటానికి అవకాశం ఎక్కడుంది ఖాన్ జీ? చివరి వారం రోజుల్లో ఆమె న స్మారకంలోనే లేదు" అన్నాడ్తు.

అతను తన తల్లి విషయం తనకు పూర్తి చెప్పకుండా ఏదో దాస్తున్నాడనిపించింది హుస్సేన్ ఖాన్‌కి. ఆ గ్రామ విడిచివెళ్ళేముందు



ఆమె విషయం కూలంకషంగా తెలుసుకొని మరీ వెళ్ళాలనుకున్నాడు నెమ్మదిగా లేచాడు.

"జాగ్రత్త ఖాన్ జీ. నువ్వు వచ్చావని తెలిస్తే పోలీసులు వూరుకోరు" అని భద్రం చెప్పాడు ఇంటి యజమాని.

అతడు మాట్లాడకుండా లేచి వెళ్ళటం చూచి కోపం వచ్చిందేమో అని భయపడ్డాడు. హుస్సేన్ ఖాన్‌కి కోపంవస్తే ఏమవుతుందో పూర్వ జ్ఞానాన్ని బట్టి అతను వూహించుకొని తత్తరపడ్డాడు.

"నువ్వేమి అనుకోవద్దు ఖాన్ జీ. న్యాయంగా కొద్దిరోజులన్నా నిన్ను నాయింట్లో అట్టి పెట్టుకోవలసింది. ఆ బాధ్యత నామీద వుందని నాకు తెలుసు, కాని ఏం చెయ్యను? వూళ్లో పరిస్థితులు ఏమీ బాగుండ లేదు ఖాన్ జీ. ఎప్పుడు దొరుకుతామా? ఎప్పుడు జైలోకి తోయిద్దామా అని కాచుక్కూచున్నారు హిందువులంతా. లేనిపోని బెడద నెత్తికి ఎక్కించుకోవడం ఎవరికి సుఖం? వెళ్ళిరా ఖాన్ జీ, ఇతరులు గుర్తు పట్టక ముందే నువ్వు ఈ గ్రామం విడిచి వెళ్ళటం మంచిదని నా ఉద్దేశం. బతికి వుంటే తరువాత చూచుకోవచ్చు."

ఈ విధంగా ఇంటి యజమాని చెవిలో రహస్యమాడినట్లు మాట్లాడుతూనే వున్నాడు-కాని హుస్సేన్ ఖాన్ వినిపించుకోకుండా బయటకు వెళ్ళిపోయాడు.

హుస్సేన్ ఖాన్‌కి ఎన్ని బలహీనతలు వున్నా అతడు పిరికివాడు మాత్రం కాదు. అందువల్ల తన బంధువు మాట్లాడే మాటలు అతని మనసుకు జుగుప్సను కలిగించినై.

ఆ యింటి యజమాని తన బంధువు రజాకార్ ఉద్యమం ముమ్మరంగా సాగే రోజుల్లో ఒక మహా నాయకుడిగా పరిగణింప బడేవాడు. ఆ చుట్టుపట్ల, అధికార వర్గంలోనూ ఒక వీరుడుగా గణన కెక్కినవాడు. రజాకార్ దళాలు ఆ చుట్టుప్రక్కల ఎక్కడ మకాం చేసినా, వాళ్ళకు కావలసిన ఆహార పానీయాలన్నీ అతనే సప్లయి చేసేవాడు. వొకటి రెండు మీటింగుల్లో రజాకార్ ఉద్యమ నాయకుడైన కాశిం రజ్వీ లతని

సేవాతత్పరతను, త్యాగ నిరతినీ ప్రశంసి
తను ఆ గ్రామం వచ్చినప్పుడల్లా,
చేస్తూవుండేవాడు. తను వచ్చిన అవకాశా
వర్గాన్నంతా పిలిచి ఆతను పెద్దయెత్తున
ఆరోజు అయిదారు వేటలూ, రెండు మ
ఇక సారా సంగతి చెప్పనే అక్కరలేదు.
తెరిచేటప్పటికి హరించుకు పోయేది. గాన
అయితే తను ఖర్చు పెట్టిందాని క
చిన మాట వాస్తవం. వూళ్ళో వాళ్ళ
వుండేవాడు. విందులకు కోళ్ళూ, కో
చేస్తూ వుండేవారు. వాళ్ళు ఇష్టపూర్వక
జులుం చేసినట్టుకు వస్తూండేవారు. ఇట
కాకుండా, కీదరైతులను బెదిరించి అత
దించాడు. అవూళ్ళో దానయ్య అనే
తను చెప్పినట్లు వినలేదన్న ఉద్దేశంతో,
కర్ దళం సహాయంతో జులుంచేసి లో
హుస్సేన్ ఖాన్ కూడా సహాయం చేశా
వూళ్ళో హిందువు లెవ్వరూ కూడా
చెయ్యడానికి రాలేదు. ఈపద్ధతిన అతన
కున్నాడు. అమ్మినవాటి నమ్మినాడు
కున్నాడు.

వీనాలికి హుస్సేన్ఖాన్‌ని ర
చేర్పించింది ఆతనే. అంతకుముందు హు
యిగా వుండేవాడు. అతని కప్పుడు సుల
వుంటే వుండేదేమోగాని, హిందువులపట్ల
ఎలా వుంటుంది? అతను చిన్నప్పటినుం
గాడు. అతనికి హిందువుల్లో అనేకమంది
అటువంటి అతనిని ఆ బంధువు ద
పోశాడు. "ఈ హిందువులంతా కలిసి
ద్రోహాలని చూస్తున్నారు. ఈ రాజ్యం
వుంది? వాళ్ళే అధికారంలోకి వస్తే
నందరమూ హిందువులుగా బలవంతంగా
జుట్టు పెంచుతారు. పంది మాంసం తినిపి
అల్లా కే ద్రోహం చేయిస్తారు" అని చెపా
అప్పటికీ అతను వస్తాయిస్తే, "
లేదు. పాకిస్తాను, ఇంగ్లండు, అమెరికా
స్తాయి, మనమీద భారత ప్రభుత్వం దా
హద్దులో వున్న స్వతంత్ర మహమ్మదీ
సైన్యాలను భారతదేశంలోకి నడుపుతా
రెవ్వరు? శాంతదేశానికి అప్పుడేముంది
ఈ దేశంలోకి చొరబడిన మహమ్మదీ
కున్నారు? ఇప్పుడూ అంతే. కాకపో
హిందూ ముక ఒకటై తిరగబడకుండా
వారిని హింసించి భయపెట్టడం వొకటే
అతని మాటలకు హుస్సేన్ఖాన్
కార్ ఉద్యమంలో చేరాడు. చేరినప్పటి
పులి అయ్యాడు అనేక ఘోరకృత్యాల
గడించాడు. ఆ డబ్బులో మిగిలింది వెళు
ఇబ్బంది కలుగకుండా ఉండగలందులకు
తనను రజాకార్ ఉద్యమంలో
దీయ మత రక్షణ' అనే నినాదంతో తన
ఇప్పుడిలా మాట్లాడుతున్నాడు. ఇన్నా
వని అడుగలేదు. అక్కడ ప్రభుత్వం ఐ
కోవాలనే కుతూహలం కూడా అతనికి
దగ్గరనుండి ఏదో వొక విధంగా తనను ప

చాడు కూడా.
అతని ఇంట్లోనే భోజనం
న్ని పురస్కరించుకొని, బంధు
ందు ఏర్పాటు చేసేవాడు.
కు డజన్ల కోళ్ళూ తెగేవి.
క పీపాసారా కన్ను మూసి
జానాతో భళ్లున తెల్లవారేది.
ట్టే, అతను పదింతలు సంపాదిం
వరికీ అతను సింహస్వప్నంగా
రాయిలూ వాళ్ళే సప్లయి
గా ఇవ్వకపోతే అతని నౌకర్లు
వంటి చిన్న చిన్న విషయాలే
ా వూళ్లో చాలా ఆస్తి సంపా
రైతు వుండేవాడు. అతను
వని ఏభై ఎకరాల పొలంరజా
ంచుకున్నాడు. ఆ జులుంలో
, మహమ్మదీయులే కాక,
ానయ్యకి మాట సహాయం
ంతమంది ఆస్తులనో కలుపు
పుంచుకున్న వాటిని వుంచు

కార్ ఉద్యమంలో
న్ఖాన్ మామూలు సిపా
మతానికి చెందాననే గర్వం
ద్వేషభావం వుండేది కాదు.
హిందువులతోనే కలిసి పెరి
హితులుకూడా వున్నారు.
కు తీసి మతద్వేషం నూరి
మనలను ఇక్కడనుంచి పార
మనది. వాళ్ళకేమీ నాక్కు
నలను బతకనివ్వరు. మనల
ర్చిపేస్తారు. గడ్డం గొరిగించి
రు. ఖురాను తగలబెట్టిస్తారు.
ు.
ం మనదవడంలో సందేహం
శాలు మనకు అండగా నిలు
న్యానికే గనక దిగితే, సరి
ప దేశాలు మరుక్షణం తమ
ు. ఆ సైన్యాలను అడ్డుకునే
కోడానికి? ఇంతకుముందు
సైన్యాలను ఎవరు అడ్డు
మన సంస్థావంలో వున్న
నం చూసుకోవాలి. దానికి
రి" అని చెప్పాడు.
క్తం గుబగుబ ఉడికింది. రజా
చీ రక్తం రుచి చూసిన పెద్ద
చేశాడు. కొంత డబ్బుకూడా
, వెళుతూ, తను లేనప్పుడు
న తల్లికి అప్పగించి వెళ్ళాడు.
ున ఆ బంధువు 'మహమ్మ
వెర్రెత్తించిన ఆ బంధువు
పాకిస్తానులో ఏమిచేస్తున్నా
ా సాగుతూవుందో తెలుసు
న్నట్లు లేదు, పైగా వెళ్ళిం
లించుకోవటానికే చూశాడు.

తను ఎవరికోసం యిన్ని ఘోరకృత్యాలు చేసినట్టు? తను ఎవరి కోసం కన్నతల్లిని విడిచి యిన్ని కష్టాలు పడినట్లు? మరణ సమయంలో సైతం తల్లిచెంత లేకుండా పోయాడే? ఎవరి కోసం? తను తల్లికి వొక్క కొడుకు. కన్ను మూసేముందు తనను చూడాలని ఆమె యెంత అలమటించిందో? అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగినై. హృదయం రెపరెప కొట్టుకుంది. ఒక్కసారి తన స్వగృహాన్నీ, తన తల్లి మరణించిన ప్రదేశాన్నీ చూడాలనిపించింది. తను వచ్చేటప్పుడు ఆ యిల్లు తాళం వేసివుండటం గమనించాడు. అప్పుడు అతను దానికంత ప్రాధాన్యత యివ్వలేదు ఎవరు తన యింటికి తాళం వేసింది? తన యింటి తాళపు చెవి యెవరి దగ్గర వుంది?

తను విడివిచ్చిన బంధువు దగ్గరే వుంటుందనుకున్నాడు. అతని దగ్గర వుండకపోయినా యెక్కడ వున్నదీ అతనికి తెలిసి వుంటుందనుకున్నాను గబుక్కున వెనుదిరిగి వచ్చినవాడు వచ్చినట్లు ఆ బంధువు యింటికి వెళ్ళాడు.

అతను వెళ్ళేటప్పటికి రంగస్థలం పూర్వం మాదిరిగా లేదు. అతని బంధువే కాకుండా, అతని చుట్టూ ఇంకా నలుగురైదుగురు మహమ్మదీయులు కూర్చొని ఉన్నారు. వారందరూ అతనికి తెలిసిన వారే. ఒకరిద్దరు బంధువులు కూడాను.

వారంతా మధ్య హుక్కాపెట్టుకొని ఒకరి విడవ ఒకరు పీలుస్తూ ఏదో గుసగుసలాడుతున్నారు. వారు మాట్లాడేది తన సంగతే అని అనుమానించాడు. హుస్సేన్ఖాన్. దానికి తగినట్లు అతన్ని చూచి వెలాతెలాబోయారు.

"నా ఇంటికి యెవరో తాళం వేశారు. నా యిల్లు ఒకసారి చూడాలని వుంది."అన్నాడు. తాను నిర్దేశించిన దానికంటే కర్కశంగా ధ్వనించింది అతని గొంతు.

ఎవరూ మాట్లాడలేదు, ఒకరి ముఖం ఒకరు చూసుకొని మెదలకుండా ఊరుకున్నారు.

హుస్సేన్ఖాన్‌కి వారి వైఖరికి కోపం వచ్చింది వీరంతా ఒకప్పుడు తన చుట్టూ తిరిగినవారే! తనను పొగిడినవారే! హిందువుల మీదకు తనను, రెచ్చగొట్టినవారే! ఎందుకిప్పుడు తనను పరాయి వాణ్ణి చూసినట్టు చూస్తున్నారు? పరాయివాణ్ణేకాదు- ఒక భూతాన్ని చూసినట్టు చూస్తున్నారు.

"మాట్లాడరేం? నా యింటి తాళపుచెవి యెక్కడుంది? యెవరి దగ్గిర వుంది?" అని గర్జించాడు హుస్సేన్ఖాన్.

"ఎవరని నువ్వడిగేది?" అన్నాడు అందులో ఒకడు.

"మిమ్మల్నే"

"మాకేం తెలుసు?" అన్నాడు అతను.

"తెలుసునని మీ ముఖాలే చెపుతున్నాయి. నా దగ్గర మీరేవో దాస్తున్నారు. నిజం చెప్పండి" అన్నాడు హుస్సేన్ఖాన్.

హుక్కా పీలుస్తున్న అతని బంధువు నోటిలో పొగ వదుల్తూ, "నువ్వు అనవసరంగా కోపం తెచ్చుకొని ప్రయోజనంలేదు ఖాన్ జీ! జరిగిన సంగతంతా చెపుతావిను. నువు వెళ్ళిపోయిన తరువాత క్రొత్తగా వచ్చిన పోలీసులు నీ కోసం చాలా కాలం వెతికారు. ఈ పరిసర ప్రాంతాలన్నీ గాలించారు. నువ్వు ఎక్కడైనా కరపడక పోయ్యేటప్పటికి ఏ రాత్రి పూటైనా కన్న తల్లిని చూట్టానికి కయినా రాకుండా వుండవనే ఉద్దేశంతో నీ యింటికి కాపలా పెట్టారు. అప్పటికీ నువ్వు దొరక్కపోయ్యేటప్పటికి నువ్వు పాకిస్తాన్ పారిపోయి ఉంటావని అనుమానపడి నీ ఆస్థంతా స్వాధీనం చేసుకున్నారు. ఏం చెప్పం? నీ తల్లిని యింట్లో నుంచి వెళ్ళ కొట్టడానికికూడా ప్రయత్నించారు."

"అప్పుడు మీరేం చేస్తున్నారు?" అని అకస్మాత్తుగా గద్దించి అడిగాడు హుస్సేన్ఖాన్.

అతని కేకకు అక్కడున్న వాళ్ళంతా ఉలిక్కిపడ్డారు.

"మేము పూరుకోలేదు ఖాన్‌జీ. మా మాట నమ్మండి, మేము జోక్యం కలిగించుకోబట్టే నీ తల్లిని ఆ ఇంట్లో ఉండనిచ్చారు. ఆమె మరణించే వరకూ ఆమెకు ఏ లోటూ రాకుండా మేమంతా వెయ్యి కన్ను



లతో కాపాడాం ఖాన్ జీ" అన్నాడు అతని బం వు.

"నేను వెళ్ళేటప్పుడు ఈమెకు కావలసి ంత డబ్బు ఇచ్చి వెళ్ళాను. అదే మయింది?" అని కోపంగా అడిగ ం హుస్సేన్ ఖాన్.

మళ్ళీ అంతా ఒకరి ముఖాలు ఒకరు చూసి న్నారు.

"చెప్పరేం ?" అని రెండడుగులు ముంద వేశాడు హుస్సేన్ ఖాన్.

"నువ్వు డబ్బు యిచ్చి వెళ్ళావా ఖాన్ ? ఆ సంగతి మాకు తెలియదే" అన్నా డతని బంధువు.

"పైగా ఆమెను ఇన్నాళ్లు మేమే పోషించా అందుకు ఇదా నువ్వు చూపే ప్రతిఫలం?" అని అడిగాడు మరొకడు.

"మళ్ళీ ఆ మాట అన్నావంటే నీ పీక న క్కతాను" అంటూ అతని మీదకు వెళ్ళాడు హుస్సేన్ ఖాన్.

"మీరంతా ఏదో కుట్ర పన్నారు. ఆ ంగతి నాకు తెలుసు. పరిస్థితులు విషమించక ముందే నా ఇంట తాళ చెవి నాకు ఇవ్వండి."

"మేము నిజమే చెవుతున్నాం హుస్సేన్ ఖ జీ. నీ ఇంటి తాళపు చెవి ఆ కొత్త పోలీసు దగ్గరే వుంది. నీ యిల్లు ళ్ళ స్వాధీనంలోనే వుంది" అన్నాడు, మరొక బంధువు, అతను మిగి వారికంటే గట్టిగా మాట్లాడాడు.

హుస్సేన్ ఖాన్ ఆ సంగతి గమనించలేదు. ళ్ళ నోటినుండి వెలువడే ఒక్కమాట కూడా నమ్మలేదు. అప్పుడు వాళ్ళను నమ్మే స్థితిలో లేదు. "ఆఖరిసారి అడుగుతున్నాను. తలు తాళంచెవి యిస్తారా, లేదా ?" అని కోర చూపులు చూస్తూ అతి నిబ్బ తగా అడిగాడు.

అతని నిబ్బరానికి కొంచెం జంకి, "మా ద లేందే ఏం చెయ్యం ఖాన్ జీ ?" అన్నాడు బంధువు.

"సరే, నే నిప్పుడే వెళ్ళి తాళం బద్ద కొట్టి నా ఇంట్లో ప్రవేశిస్తాను. ఎవ్వరు అడ్డం వస్తారో రండి" ని బయలు దేరాడు హుస్సేన్ ఖాన్.

"అడ్డం రావలసిన అవసరం మాకులేదు. ని ఆ ఇల్లు పోలీసుల స్వాధీనంలో వున్నదని మాత్రం మరచిపోకు. వ్వాపని చేస్తే నిన్ను పోలీసులు పట్టుకోక మానరు; జైల్లో వెయ్యక మానరు. తరువాత మమ్మల్ని అని ప్రయోజనం వుండదు" అన్నాడు ఒక బంధువు.

హుస్సేన్ ఖాన్ అతని మాటలు వినిపించుకోలేదు. సరాసరి తన ఇంటి వద్దకు వెళ్ళాడు. దగ్గరవున్న కొండరాయి తీసుకొని తాళం బద్దలుకొట్టి ఇంట్లో ప్రవేశించాడు. అప్పటికే చీకటి పడింది. జేబులోంచి బ్యాటరీలైటు తీసి వేసి చూశాడు. ఇల్లు శుభ్రంగా తుడిచి పెట్టబడివుంది ఒక్క గుడ్డపీలిక కూడా లేదు. అందులో తనకు గానీ, తన తల్లికి సంబంధించిన వస్తువుగానీ ఒక్కటీ లేదు. చివరికి తన తల్లి సంబంధించిన మంచం కూడా లేదు. చివరికి అతనికి ఆశ్చర్యం వేసింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న మాట నిజమేనేమో అనుకున్నాడు. ఇంట్లోవున్న వస్తువులన్నీ కూడా వాళ్ళు స్వాధీనం చేసుకొని వుండాలి అనుకున్నాడు. ఒక్కక్షణం బంధువులు చెప్పింది నిజమేనేమో, వాళ్ళని అనవసరంగా అపార్థంచేసుకున్నానేమో అని అనుకున్నాడు. అయితే తనపట్ల పోలీసు నిఘా వుండి వుంటుంది. అందుకని వారు భయపడి వుంటారు-అని అనుకున్నాడు,

హుస్సేన్ ఖాన్ తన ఆలోచనలో తానుండగా. 'ఎవరూ' అని అడిగారు ఎవ్వరో.

ఆ ప్రశ్నకు ఉలిక్కిపడి, చేతులో ఉన్న బ్యాటరీలైటు అప్రయత్నంగా ఆ ధ్వని వచ్చిన వైపుకి త్రిప్పాడు హుస్సేన్ ఖాన్. ఒకవ్యక్తి కనుపించాడు. ఆ లైటులో ఆ వ్యక్తి మళ్ళీ "ఎవరు నీవు?' అని అడిగాడు. ఆ వ్యక్తిని ఎక్కడో చూచినట్టుంది హుస్సేన్ ఖాన్ కి, చటుక్కున జ్ఞాపకం వచ్చింది. ఆ వ్యక్తి పేరు దానయ్య. ఆతను ఆ గ్రామంలోని ఒక మోతుబరి రైతు—తన బంధువు రజాకార్ ఉద్యమం రోజుల్లో, తనసహాయంతో ఏభై ఎకరాలు భుక్తం చేసుకుంది ఆ రైతుదే.

దానయ్య "మాట్లాడవేం?" అంటూ రెండడుగులు ముందుకు వేసి, పరీక్షగా చూశాడు. గుర్తుపట్టాడు.

"నీవా హుస్సేన్ ఖాన్!" అని ఆశ్చర్యంగా సాదరంగా అడిగాడు

"అవును నేనే."

"ఎప్పుడొచ్చావు?"

"ఇంతకు ముందే"

"నీకు తెలియదేమో హుస్సేన్ ఖాన్ నీ తల్లి మరణించింది."

"విన్నాను."

"దుర్మార్గులు చాలా అమానుషంగా ప్రవర్తించారు హుస్సేన్ ఖాన్. కాటికి కాళ్లు చాచుకొనివున్న వృద్ధురాలనినైనా జాలితలచక పోయారు."

తన దగ్గరనుంచి ఇంతవరకూ దాచబడిన విషయమేదో దానయ్య చెప్పబోతున్నాడని గ్రహించాడు, హుస్సేన్ ఖాన్. "ఎవరు?" అని అడిగాడు, పోలీసులు కావచ్చుననే ఆశకొద్దీ.

"వారే", అని తన బంధువుల పేర్లు చెప్పేటప్పటికి హుస్సేన్ ఖాన్ కి విషయం తెలుసుకోవాలనే ఆతురత ఎక్కువైంది.

"ఏం చేశారు? జరిగిందంతా వివరంగా చెప్పు దానయ్య భాయీ!" అని అడిగాడు.

"నువ్వెళ్లేటప్పుడు మీ అమ్మకు కొద్దిగా రొక్కం, నగలూ ఇచ్చి వెళ్ళావుటగదా.?"

"అవును. నేనేమైనా ఆమెకు ఇచ్చింది కదలకుండా వుంటుందనే ఉద్దేశముతో ఇచ్చి వెళ్ళాను."

"ఆ డబ్బంతా నీ బంధువులే కాజేశారు హుస్సేన్ ఖాన్ భాయ్. ఆమె దగ్గర వుంటే పోలీసులు సోదాచేసి పట్టుకువెళ్తారని, అది దొంగ సొమ్ము గనక పోలీసుల కంటిపడితే నీకు ప్రాణాపాయం కలుగవచ్చునీ భయపెట్టి తీసుకున్నారు. నువ్వు తిరిగి రాగానే దమ్మిడీలతో సహా ఆ ధనం నీకు ముట్టచెప్తుతామనీ ఆమెను నమ్మించాడు. ఆ డబ్బు సంగతి తరువాత ఒక సంవత్సరంలో నేను అడిగితే నాకు తెలియదు పొమ్మన్నాడు నీ బంధువు,"

"డబ్బు తీసుకుంటే తీసుకున్నాడు. ఆమెకైనా సరిగా చూశాడా అంటే అదీలేదు. దొంగనోటు ఒకటి సృష్టించి డిక్రీచేయించి

నీ ఇల్లు తన పేర కొట్టించి ే ుంచుకొని ఆమెను ఇంటిలోనుంచి బయటకు పంపాడు"

దానయ్య చెప్పే మాటలు న్నకొద్దీ హుస్సేన్ ఖాన్‌కి శివమెక్కి నంత పనయ్యింది. రజాకార్ ఉ ్యమంలో పనిచేసిననాటి క్రౌర్యం అతని కళ్ళలో కనిపించింది.

"అయితే యిప్పుడా యిల్లు బద్మాష్ పేరనే వుందన్నమాట!" అన్నాడు పళ్ళు పటపటా కొరుకు .

"ఔను భాయీ" అన్నాడ దానయ్య.

"పోలీసులు స్వాధీనం చేసు లేదన్నమాట!"

"పోలీసులకు యేం సంబం ? నువ్వతన్ని చూశావా? పోలీసులు స్వాధీనం చేసుకున్నారని చెప్పా ?"

"అవును"

"వట్టిది భాయీ, అంతావ . ఈ యిల్లు తన పేర కొట్టించుకొని మీ అమ్మకు నిలువ నీడ లేకుండా శాడు. అయితే అందులో ప్రత్యే కంగా అతన్ని ్నవలసిందికూడా క్కువ లేదు. నీ మీద ప్రభుత్వం విధూపుంందని అతనికి తెలుస అంతకు ముందు అతను నీతో స్నేహంగా వుండేవాడుగదా! చేత అనేక దుర్మార్గపు పనులు చేయించాడు కదా! వాటిని ప స్కరించుకుని ప్రభుత్వం తన్నేం చేస్తుందో అనే భయంకొద్దీ, నీకు తనకూ ఎట్టి సంబంధం లేదని మీ అమ్మవట్ల అంత దారుణంగా ప్రవ ంచాడు."

తనవట్ల అంత భయంగా అంత విచిత్రంగా తన బంధువు ఎందుకు ప్రయత్నించాడో, వీలైన త త్వరలో ఆ గ్రామ నుంచీ వెళ్ళి పొమ్మని ఎందుకు సలహా చెప్పా హుస్సేన్ ఖాన్ కిప్పుడు అర్థ మయింది. ఆ గ్రామంలో ఎక్కు సేపు వుంటే ఈ సంగతులన్నీ తనకు తెలుస్తాయని అతను భయపడ్డా . ఈ సంగతులు తెలిస్తే తనేం చేసేదీ అతను గతాన్నిబట్టి ఊహిం కోగలడు.

ఈ సంగతులు తెలియగానే న తల్లిని హింసించిన వారి మీద పగ తీర్చుకోవాలనే ఉద్రేకం అ ని ఆవహించింది, కాని వెంటనే అవసానదశలో తన తల్లి ఎలా పిందీ తెలుసుకోవాలనే కాంత పెల్లుబికింది.

"ఇంట్లో నుంచి వెళ్ళగొట్ట డిన నా తల్లి ఏమయింది?" అని భగవంతుడిని ప్రశ్నించినట్లు ప్రశ్ని చారు హుస్సేన్ ఖాన్.

"నీ తల్లికి ఏ ఇబ్బందీ రాక ండా నేను సాకాను భాయీ! ఆ విషయం నువ్వు దిగులు పెట్టుకోక " అన్నాడు దానయ్య "ఈమెను నేను నా ఇంటికి తీసుకు వెళ్ళాను. బతికి నన్నాళ్ళు నా తల్లి లాగానే చూసుకున్నాను కాకపోతే నిన్ను ాడాలనే ఆమె కోర్కెను తీర్చలేక పోయాను."

"నన్ను చూడాలని అమ్మ ోరిందా భాయీ?" అని అడిగాడు హుస్సేన్ ఖాన్ రుద్ధ కంఠంతో.

"పిచ్చివాడా! మరణ క ంలో తన సంతానం సన్నిధిలో వుండాలని ఏ తల్లి కోరు కోదు? న పుత్రుని చేతుల్లో ప్రాణాలు వదలాలని తల్లి తండ్రులకు ఉంట ది. అది సహజం. అలాగే నీ తల్లి కోరుకుంది. ఆ ఒక్క కోర్కెను న తీర్చలేక పోయాను" అన్నాడు దానయ్య.


ఈ విషయం చెపుతుంటే ద య్య కండ్లు కూడా చెమ్మగిల్లినై, అతని కంఠం కూడా గాద్గదిక మ ంది.

తన తల్లి ఎంతో అపకారం అనుభవించిన దానయ్య, తన తల్లి పట్ల ఎంత వుదారంగా ప్రవర్తించ ో తెలుసుకొని ద్రవించి పోయాడు హుస్సేన్ ఖాన్.

"భాయ్. అల్లా నిమ్మా నీ టుంబాన్నీ ఎప్పుడూ కనిపెట్టుకొని వుంటాడు" అని గాఢంగా కౌగ ంచుకొని అతని భుజం కన్నీటిలో తడిపి వేశాడు.

ఉద్వేగం తగ్గిన పిదప క ్రు తుడుచుకొని, "ఆ బద్మాష్ కాజేసిన ఏభై ఎకరాలు ఏమైనా భాయీ?" అని అడిగాడు,

"ప్రభుత్వం నా భూమి కు ఇప్పించి వేసింది" అన్నాడు దానయ్య.



తాను చేసిన ఒక నేరమయినా రద్దయి నందుకు సంతోషించి నిట్టూర్పు విడిచాడు హుస్సేన్ ఖాన్. ఇంతలో తలుపు దగ్గర అలికిడైంది. ఎవ్వరో దులుతున్నట్టు వినిపించింది.

సంధించి విడచి పెట్టిన బాణంలా రివ్వున బయటకు పరుగెత్తాడు హుస్సేన్ ఖాన్.

బయట అతని బంధువూ, మరి కొందరు మహమ్మదీయులు తారట్లాడుతూ వుండటం చూశాడు - వారే అయి వుంటారని అను మానంతోనే అతను బయటకు పరుగెత్తుకుని వచ్చాడు.

అతనిని చూచి వారు పారిపో సాగారు. అతని బంధువు భోగ లాలసుడు అనటం వల్ల వూదర శరీరం గలవాడు. అతను మిగిలిన వాళ్ళతో పాటు పరుగెత్తలేక, వెన్నంటిన హుస్సేన్ ఖాన్‌కి దొరికి పోయాడు. అతని శరీర స్పర్శకు పెచ్చు రేగిన కోపంతో ఒళ్ళు మరచి పోయాడు హుస్సేన్ ఖాన్.

"బద్మాష్, సైతాన్, ఇక్కడికి ఏం పనిమీద వచ్చావురా బేటా!" అని ఎడా పెడా వూపిరి సలపకుండా కొట్టాడు. అప్పటికీ కోపం తీరక డొక్కలో కాలితో ఒక తన్ను తన్నాడు. కసాయి వాడి చేతిలోని కత్తిని చూచి అరచిన మేకకు మల్లే విన్నవాళ్ళు ఒళ్ళు జలదరించేటట్లు అరిచాడు బంధువు.

అంతలో దానయ్య పరిగెత్తుకుంటూ వచ్చి హుస్సేన్ ఖాన్ చేతుల్లోనుంచి అతనిని విడిపించాడు. ఇక తనకా అపాయం జరగదని తెల్సుకొని, "చూడు నిన్నేం చేస్తావో, రేపీపాటికి నిన్ను జైల్లో పెయిం చకపోతే నాపేరు మారుపేరున పిలువు. దానయ్య భాయీ, వీడు నన్ను కొట్టిన కొట్టుడు నువ్వు చూశావుగా? నువ్వు పోలీసు వాళ్ళ దగ్గర సాక్ష్యం చెప్పాల్సి వుంటుంది". అన్నాడు హుస్సేన్ ఖాన్ బంధువు.

"నేను సాక్ష్యం చెప్పవలసివుంటే చాలా సంగతులు చెప్పవలసి వుంటుంది భాయీ! ముందు ఆ విషయం ఆలోచించుకొని మరీ దిగు" అన్నాడు దానయ్య.

"అంతే నంటావా దానయ్య భాయీ?" అని నీరసంగా అడిగాడు హుస్సేన్ ఖాన్ బంధువు.

"అంతే"

అతను, ఈ మాటకు ఒక గుటకవేసి "అయితే ఈ అవమానాన్ని దిగమింది వూరుకోమంటవా దానయ్య భాయీ? అని" అడిగాడు.

"దిగమింది వూరుకోవటం నీ ఆరోగ్యానికే మంచిది" అన్నాడు దానయ్య.

నువ్వు చెప్పావు గనుక వూరుకుంటాను. అయితే ఒక మాట దానయ్య భాయీ. ఈ హుస్సేన్‌ఖాన్‌మీద పోలీ నిఘావుంది. అతనికి ఆశ్రయం ఇవ్వటం ప్రమాదం. తరువాత చెప్ప లేదనకుండా ముందు చెపుతున్నాను నీ ఇష్టం" అన్నాడు హుస్సేన్‌ఖా బంధువు.

"ఆ సంగతి నేను చూసుకుంటాను. నువు మాత్రం యీ విషయంలో జోక్యం కలి ంచుకోకు" అన్నాడు దా య్య.

"నువ్వు చూసుకుంటానంటే నాకు అ కంటే ఏం కావాలి దానయ్య భాయీ? యీ గ్రామాలలో నీ మా కాదనేవాళ్ళెవరూ? మేమంతా కూడా నువ్వెట్లా చెపితే అట్లా యేవాళ్ళమే గదా! వెళ్ళొస్తా" అని వెనుదిరిగాడు హుస్సేన్‌ఖాన్ బం వు.

అతను వెళ్ళగానే. "నువ్వు చేసిన పని గాలేదు భాయీ!" అన్నాడు దానయ్య హుస్సేన్‌ఖాన్‌ని ఉద్దేశించి.

"ఇతని మాటలు విని నేను ఎన్నో ఘోర ృత్యాలు చేశాను", హుస్సేన్‌ఖాన్ అన్నాడు,

"అయి వుండవచ్చు."

"ఇతనిని నమ్మి మా అమ్మను ఇక్కడ విడి పెట్టి వెళ్ళాను"

"అయి వుండవచ్చు".

"ఇన్నీ చేసి నేను వూరినుంచి తిరిగివస్తే ఎవరో పరాయివాణ్ణి పలకరించినట్లు పలకరించాడు. అన్నీ అబద్ధాలు ప్పి నన్ను మోసం చెయ్యటానికి ప్రయత్నించాడు భాయీ. ఈ మాన్నుంచి ఎంత వేగంగా పంపటానికి వీలుంటే, అంత వేగంగా పటానికి పన్నాగం పన్నాడు".

"ఆ సంగతులు నేను కాదనడంలేదు"

"ఇక వాడిని ఏం చేస్తే పాపం దానయ్య యీ? నువ్వు అడ్డు వచ్చావు గనుక వూరుకున్నాను. లేకపోతే ఇవా వాడి ప్రాణాలు తీసేవాడిని".

"అందుకు మనకేం హక్కున్నది హుస్సే ఖాన్? ఇతరులను శిక్షించడానికి మనం అర్హులమా? మనం మాత్రం తప్పులు చెయ్యటం లేదా? మన మనస్సులో మాత్రం మలినం లేదా?" అన్నాడు దానయ్య.

ఈ మాటలను దానయ్య తన మాటలు ధోరణిలో అమాయకంగానే — అన్నాడు. అలా అనడానికి ఒక ప్రత్యే కారణం అంటూ ఏమీలేదు. కాని అతనిమాట ఒక్కసారిగా హుస్సేన్‌ఖాన్‌కి తన పూర్వ జీవితాన్ని గుర్తుకు తెచ్చింది. ముఖ్యంగా పార్వతి జ్ఞాపకం వచ్చింది.

ప్రథమంగా తన చూపులు ఆమె మీదకు వాలగానే ఆమె భయపడి చూసిన బిత్తర చూపులు, ఆమె పారిపోతుంటే తాను వెంటపడటం జ్ఞాపకం వచ్చి. లేడి వెంటపడిన వన్యవ్యాఘ్రం కంటే తాను కఠినాకష్టంగా ప్రవర్తించినా వూరుకున్నాడు. తాను మనిషై వుండి అంత నికృష్టంగా ఎలా ప్రవర్తించింది అప్పుడు తనికి అర్థంకాలేదు. ఏ క్షణమూ ఆమె మీద అతనికి జాలికలుగలేదు. మీద వస్తున్న తనను ఒక భూతాన్ని చూచినట్లు చూచి ఒక మూల నక్కి గోడకు ఇల కర చుకుపోయి, అరవలేక నోరు తెరుచుకొని నుంచున్న ఆమెకు చూచినప్పుడు సైతం అతనికి జాలి కల్గలేదు. తను వెళ్ళిపోటానికి దుస్తులను ధరిస్తున్నప్పుడు ఆమె హఠాత్తుగా లేచివచ్చి అతని పాదాలమీద వాలింది. అప్పుడు కూడా అతనికి జాలి కలుగలేదు. ఒక తన్నుతన్ని వెళ్ళిపోయాడు. అప్పుడు కూడా అతనికి జాలి కలుగలేదు.

ఆమె ఎందుకలా తన కాళ్ళమీద వాలింది అ ఆలోచన అతని కప్పుడు తట్టలేదు. ఇప్పుడతనికి ఆలోచించ బుద్ధయింది. తనలో ఏమైనా చెప్పదలచిందా? దాదా చెప్పిన మాటలను బట్టి చూస్తే ఆమె తనకు భర్తగానే భావించినట్లు కనపడుతుంది. అప్పుడామాట ఆమె చెప్పదలిచిందా? ఆ మాట చెప్పటానికి కూడా తను అవకాశం ఇవ్వలేదు. తన్ని వెళ్ళిపోయాడు.

అయినా తనపట్ల ఆమెకు కోపం కలుగలేదు. తను తిరిగివస్తే పిల్లవాణ్ణి అప్పగించమని దాదాను కోరింది. అటువంటి మనిషి జీవితాన్ని తాను తమపకాళ్ళతో త్రొక్కి నాశనంచేశాడు. తనకుమనిషిగా బతికే అర్హత వుందా? దాదా ఎంత మంచిమాట అన్నాడు. పార్వతిని బలాత్కరించిన వాడు కనుపిస్తే పిల్లవాడిని ఇవ్వకపోగా ముక్కలు ముక్కలుగా నరికి కాకులకూ, గద్దలకూ వేసేస్తానన్నాడు! దాదా ఆ పని చేస్తే ఎంత బాగుండును! తన కొడుకుని తెచ్చుకునే అర్హత కూడా తనకి లేదు. ఇతను నా పిల్లవాడు అని ఏ ముఖం పెట్టుకుని దాదాకు చెప్పగలడు! లోకానికి చాటగలడు! ఇటువంటి తనకు ఇతరులను శిక్షించే అర్హత ఏముంది?

హుస్సేన్‌ఖాన్‌కి తన తల్లి జ్ఞాపకం వచ్చింది. తాను రజాకార్ ఉద్యమంలో తిరిగే రోజుల్లో ఆమె వారించింది. 'అందరం కలిసి మెలిసి బ్రతుకుతున్నాం బేటా! ఎన్నడూ లేని పగ ఇప్పుడెందుకు కావలసి వచ్చింది?' అని అడిగింది. అమాయకులనూ, నిరాయుధులను హింసించిన వాడెవ్వడూ బాగుపడడు బేటా. ఈ వృత్తి మానివెయ్యి. కాకపోతే ఇంకెక్కడికన్నా వెళ్ళి బ్రతుకుదాం' అన్నది. తాను వినలేదు. తాను కొల్లగొట్టిన డబ్బు ఇంటికి తెస్తే ఆమె ఆ డబ్బు ముట్టుకునేది కాదు. తను పాకిస్తాన్ వెళ్ళేటప్పుడు కూడా తన దగ్గరవున్న డబ్బూ, నగలూ తీసుకోవటానికి ఆమె నిరాకరించింది.

తన దగ్గర వుంటే పోలీసులు పట్టుకుంటారనీ, తనకు అపాయమనీ చెప్పి, అప్పగించి వెళ్ళాడు. తనకు ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని భయపడి ఆ డబ్బుని దాచడానికి ఆమె అంగీకరించింది. అవసరమైతే వాడుకుంటుంది. గదా అని తను అనుకున్నాడు.

నిజానికి అతను పాకిస్తాన్ వెళ్ళటం అతని తల్లికి ఏ మాత్రం ఇష్టంలేదు.

"దూరపు కొండలు మనుపు బేటా" అన్నదామె.

"పుట్టిన వూళ్ళో పనికిరాని వాళ్ళం ఇంకొక చోట పనికి వస్తామా బేటా?" అన్నది.

"నోరు మంచి వుంటే వూరు మంచి వుంటుంది. అది లేనప్పుడు ఎక్కడికి వెళ్ళినా ఒకటే బేటా" అన్నది.

"కష్టాలు వచ్చినంత్యాని కాని దేశం వెళ్తారా బేటా?"

"ఎవ్వరూ అన్నం వూరికే పెట్టరు ఎవ్వరు రెక్కల మీద వాళ్ళం బ్రతాకాల్సిందే బేటా!"

"పుట్టి పెరిగిన దేశం మనది కాకుండా పోయిందా? ముక్కూ మొహం ఎరగని దేశం మనదైందా? ఎట్లా అవుతుంది బేటా?"

ఇటువంటి మాటలు ఎన్నో అన్నదామె. హుస్సేన్‌ఖాన్ వినిపించుకోలేదు. అన్ని మాటలనూ పెడ చెవిని పెట్టి ప్రయాణం కట్టాడు.

"వెళ్ళొస్తానమ్మా" అన్నాడు హుస్సేన్‌ఖాన్.

అతని తల్లి అతనిని కావలించుకొని "బేటా, వెళ్తున్నవ్, మళ్ళీ నిన్ను చూస్తానో లేదో ఒక మాట చెబుతా బేటా! ఎక్కడున్నా పది మందితోనూ మంచిగా వుండు. లేని పోని ఉద్రేకాలు పెంచుకొని శత్రుత్వం పెట్టుకోకు. ఉద్రేకాలు వస్తుంటై, పోతుంటై, మనిషి పది కాలాల పాటు సుఖంగా బ్రతక వలసిన వాడు. పది మందితో మంచిగా ఉండ గలవాడికి ఎక్కడున్నా ఏ లోటు రాదు బేటా! ఆ మంచి తనం లేనివాడు ఎక్కడున్న ఒక్కటే" అన్నది.

తను పాకిస్తాన్ వెళ్ళబోయేటప్పుడు తల్లి చెప్పిన ఈ మాటలు ఇప్పుడు అతని చెవుల్లో ఖంగున మ్రోగినై - తనకు తెలియకుండానే వెక్కి వెక్కి ఏడవ సాగాడు హుస్సేన్‌ఖాన్.

"ఏమిటది హుస్సేన్‌ఖాన్, అడదానికి మల్లే ఏడుస్తున్నావ్?"

"నేను చాలా ఘోరాలు చేశాను భాయీ, అల్లా నన్ను క్షమించడు," అన్నాడు హుస్సేన్‌ఖాన్.

"తప్పకుండా క్షమిస్తాడు భాయీ. మీ అమ్మ ఆఖరి మాటలు అవే."

"ఏమన్నది అమ్మ?"

"నా బిడ్డ చేసిన తప్పులను అల్లా తప్పక క్షమిస్తాడు. వాడు కనిపిస్తే ఈ మాట వాడికి చెప్పు బేటా" అన్నది.

"అమ్మా!" అని ఆక్రోశించాడు హుస్సేన్‌ఖాన్. ఆ క్షణం ప్రపంచం అంతా కరుణారస పూరితంగా కనిపించింది హుస్సేన్‌ఖాన్‌కి.

ఎటు చూచినా మాయని అతని తల్లి ము ఖమే కనిపించింది. అతని తండ్రి వల్ల ఆమె సుఖపడలేదు. అతను త్రాగి గోతు, తాగి వచ్చి ఆమెను అకారణంగా హింసించే వాడు, కుమార వల్ల కూడా ఆమె సుఖపడ లేదు అయినా ఆమె ఎనాడూ ఎవ్వరి పల్లెత్తి మాటయినా అని ఎరుగదు. శివుడు హాలా హలాన్ని మింగి అమృతాన్ని ఇచ్చినట్లు మామిడి చెట్లు మలిక పదార్థంతో ఆకలి తీర్చుకుని పండును అందించి నట్లు, గోమాత గడ్డి గాదల తిని మధ క్షీరధారలను కురిసినట్లు ఆమె కష్టాలను జీర్ణించుకుని, మంద హాస రేఖలను ప్రసరించేది.

అమ్మకంటే మధురమైన భావం, స్మృతి యీ ప్రపంచంలో మరొకటి లేదనుకున్నాడు హుస్సేన్ ఖాన్. అటువంటి అమ్మను తాను కాపాడుకోలేకపోయాడు. కోల్పోయాడ అమ్మను అతను కోల్పో యింది యీనాడు కాదు - ఏనాడు తన హృదయంలో కర్కశ భావా లకు ఉనికి ఏర్పడిందో ఆనాడే కోల్పోయడు.

తనలో చెలరేగిన క్రౌర్యాగ్ని అమ్మను దహించింది. పార్వతిని దహించింది. తనకు ఇప్పుడిక మిగిలిందేమి? బూడిద-తనను ప్రేమించిన వారి బూడిద.

"పార్వతీ?" అని పిలిచాడు హుస్సేన్ ఖాన్ పార్వతి — ఎక్కడి నుంచో ఊ అని పలికినట్లే? అనిపించింది అతని మనస్సుకి.

"అమ్మ నన్ను క్షమించింది. నువ్వు కూడా నన్ను క్షమించవా పార్వతీ?" అని అడిగాడు.

అమ్మకు బిడ్డను క్షమించే అధికారం వుంది. పార్వతికి ఎక్కడిది? ఆమెకు వున్న అధికారం కష్టాలు పడటమే. బాధలను అనుభవించటమే తన తల్లి - బిడ్డ గనుక క్షమించింది. త తండ్రిని క్షమించడమనే భావమే ఆమెకు కలుగలేదు. అతను పెట్టిన కష్టాల నన్నింటినీ భరించ టమే ఆమె కర్తవ్యం. పార్వతి అంతే చేసింది.

పార్వతి కదలకుండా తనకు ఎదురుగా నిలబడి కన్నీరు పెట్టు కుంటూ వుందనుకున్నాడు హుస్సేన్ ఖాన్

"పార్వతీ?"

ఆమె అర్ధ నిమిలిత నేత్రాలతో వింటున్న దనుకున్నాడు. హుస్సేన్ ఖాన్.

"నీ బిడ్డను నాకు ఒదిలి వెళ్లావు? నేను కిరాతకుణ్ణి, నీ బిడ్డను తాకే అర్హత ఈ కిరాతకునికిలేదు. పార్వతీ మలినపడిన ఈ చేతులలోకి నీ బిడ్డకు ఎలా తీసుకునేది? మలిన వాయువుల స్పర్శ తప్ప నా వల్ల నీ బిడ్డకు వచ్చేది ఏముంది? నీ బిడ్డకు పెంచటానికి దాదాయే అర్హుడు. దాదా చేతుల్లో వాడు ఏ అన్యాయము చెయ్యకుండా బ్రతుకుతాడు. దాదాకు మల్లే అన్యాయాలకు కోపగించుకునే శక్తిని సంపాదిస్తాడు. వాడిని అతని చంకనే పెరగనీ" అన్నాడు.

పార్వతీ తన ఆక్రోశం విని కను రెప్పలను వాల్చింది అనుకు న్నాడు. తన కోర్కెకు శిరసావహించడమే తన ధర్మం అని అను కుంటూ వున్నదనుకున్నాడు. భార్య కంటె భర్తకే ఎక్కువ తెలుసు అని కూడా ఆమె అనుకుంటూ వుండవచ్చు అనుకున్నాడు.

"పార్వతీ!" అని తల్లి గోవుకోసం లేగదూడ అరిచినట్లు అరచి, చాలబడి, తలను చేతులతో పట్టుకొని పసివానికంటే ఎక్కువగా రోదిం చాడు.


ప్రక్కన నుంచుని చూస్తున్న, వింటున్న దానయ్యకి ఇదంతా అయోమయంగా కనిపించింది. హుస్సేన్ ఖాన్‌కి మతేమన్నా చెడుతూ వుందేమోనని భయపడ్డాడు.

"భాయీ, హుస్సేన్ ఖాన్."

అతను పలకలేదు. రోదించటం ఆపలేదు. భుజం మీద చెయ్యివేసి! "ఇటు చూడు" అన్నాడు. హుస్సేన్ ఖాన్ తల పైకెత్తి చూశాడు. చీకట్లో అతనిముఖం కారుమబ్బు తునకలాగ కనుపించింది దానయ్యకు.

"తప్పులు అందరం చేస్తాం భాయీ, ఆ ప్రత్యేకత నీ ఒక్కడికే అనుకోకు. కాకపోతే చేసిన తప్పులు దిద్దుకొని జీవయాత్ర సాగించాలి గాని. ఇట్లా నిస్పృహకు లోనయితే ఎట్లా?"

"నేను చేసిన తప్పులు దిద్దుకోటానికి వీల్లేనివి దానయ్య భాయీ




పరిస్థితులు చెయ్యిదాటి పోయినవి"

"దిద్దుకోటానికి వీల్లేని తప్పులు వుంటవని నేను అనుకోను"

"నీవు ఒక పద్ధతిన బ్రతికిన వాడివి భాయీ. హద్దుమీరి బ్రతికిన నా బోటి వాడికి గాని తప్పులు తెచ్చే ఘోర ఫలితాలు అనుభవంలోకి రావు. అర్థంకావు."

"సరే కాని. లే" అన్నాడు దానయ్య, అతనితో వాదించి లాభం లేదని, వాదించడానికి అది సమయం కూడా కాదని.

"ఎక్కడికి భాయీ? నాకీ ప్రపంచంలో జానెడు చోటు కూడా లేదే?" అన్నాడు హుస్సేన్ ఖాన్.

"ఎందుకు లేదు? మా యింటికి వెళ్దాంరా. నా యింట్లో నీ యిష్టం వచ్చినన్ని రోజులు వుండవచ్చు. మళ్ళీ నీవు జీవితంలో నిల తొక్కుకునే వరకూ నిన్ను కాపాడే భారం నాది"

దానయ్య ఔదార్యానికి హుస్సేన్ ఖాన్ ఆశ్చర్యచకితుడయ్యాడు తనను ఇంటికి తీసుకువెళ్ళటం, తనకు కాపాడే భారం మీదవేసుకోవడం సామాన్యమయిన పనికాదు. నిప్పుకణాన్ని పంచెన ముడివేసుకోవటం వంటిది. తన మీద పోలీసు నిఘా వుంది. పోలీసులకు తనిక్కడకు వచ్చి నట్లు ఈ పాటికి తెలిసి వుండవచ్చు. వారు తనను ఏ క్షణం అరెస్టు చేసినా చెయ్యవచ్చు. అటువంటి తనకు ఆశ్రయమిస్తే పోలీసులు వూరు కోరు. దానయ్యను కూడా అరెస్టుచేసి జైలుకు పంపవచ్చు.

ఈ సంగతులు దానయ్యకు తెలియనవి కావు. తెలిసి ఉంటే తనకు ఆశ్రయం ఇస్తానంటున్నాడు. ఎంత ఔదార్యం చూపు తున్నాడీ దానయ్య! తాను రజాకార్ ఉద్యమంలో పనిచేసినన్నాళ్ళూ వీలుచిక్కినప్పుడల్లా దానయ్యకు అపకారం చేస్తూనే వచ్చాడు. వాట నన్నిటినీ ఎలా మరచిపోయాడో ఈ దానయ్య? మానవుల్లో మంచి తనం పూర్తిగా నశించలేదని తెలుసుకున్నాడు హుస్సేన్ ఖాన్.

తన మూలాన ఇక ఎవ్వరికి ఎటువంటి తావివ్వగూడదని నిశ్చ యించుకున్నాడు.

"రా భాయీ" అన్నాడు దానయ్య.

"క్షమించు భాయీ—నా పాపభారంలో నేను ఎవ్వరికీ భాగం యివ్వదలచలేదు. నా పాపభారాన్ని నన్నే మొయ్యనియ్యి. ఇప్పటికే నేను నీకు అనేక విధాల ఋణపడి వున్నాను. ఆ ఋణాన్ని ఇంకా పెరగనివ్వదలచలేదు" అన్నాడు.

"మరి ఇప్పుడేం చేస్తావు?"

"ఈ గ్రామం విడిచి వెళ్ళిపోతాను భాయీ"

"ఎక్కడికి భాయీ ?"

ఎక్కడికని చెప్పగలడు హుస్సేన్‌ఖాన్ ? అతనికి జీవితం తెగిన గాలిపటం అయింది. తాడులేని బొంగరం అయింది. అతని జీవితానికి ఒక ఆదర్శం లేదు. ఒక ప్రయోజనం లేదు. తన కోసం తను బ్రతుక వలసిన అవసరం కనపడటం లేదు. ఇతరుల కోసం బ్రతకటానికి వారెవ్వరూ లేరు.

"మాట్లాడవేం భాయీ ?" అని మళ్ళీ అడిగాడు దానయ్య. ఈ సారి అతని కంఠం రుద్ధమవటం గమనించాడు హుస్సేన్‌ఖాన్.

"శూన్యంలోకి" అన్నాడు.

దానయ్య కొంచెం సేపు ఆలోచించి, "సరే నీ యిష్టం వచ్చినట్లే చేయవుగాని. కాని ఒకసారి మా యింటికి రావాలి తప్పదు" అన్నాడు

"దేనికి భాయీ ?"

"పని వుంది"

"ఏమిటది ?"

"అమ్మ వెళ్ళిపోతూ నాకు ఒక చిన్న ట్రంకుపెట్టె అప్పగించి వెళ్ళింది. నీవు కనపడితే అది నీకు అప్పగించమన్నది"

"అమ్మ ట్రంకు పెట్టె విడిచిపెట్టి వెళ్ళిందా" అని ఆశ్చర్యంగా అడిగాడు హుస్సేన్‌ఖాన్, ఆ ఆశ్చర్యంలో సంతోషం మిళితమై లేకపోలేదు.

"అవును భాయీ !"

"అది నాకు అప్పగించమన్నదా ?"

"అవును"

"పద భాయీ, పద" అని లేచాడు హుస్సేన్‌ఖాన్.

అందులో ఏమున్నదో చూడాలని అతనికి ఆతురత కలిగింది. కన్నతల్లి ఇచ్చిపోయిన తుది కానుక అది.

ఇద్దరూ కలిసి వెళుతున్నారు. దారిలో వారికి కొందరు రైతులు తారసిల్లారు. వారిలో కొందరు దానయ్యకు దణ్ణంపెట్టి తొలగ పోయారు. మరికొంతమంది పలకరించారు. ఇన్నాళ్ల దానయ్య వూళ్ళో మంచి పలుకుబడి సంపాదించాడని గ్రహించాడు హుస్సేన్‌ఖాన్. దానయ్య మొదటినుంచీ కూడా నిజాయితీపరుడే. ఆ నిజాయితీయే నైజాం ప్రభుత్వానికి కంటకంగా వుండేది. జాగీర్ ఉద్యమానికి పక్కలో బల్లెంలాగుండేది. ఆ రోజుల్లో అతని నిజాయితీకి భయపడి, గ్రామస్థులు వీలైనంతవరకు అతనికి దూరంగా వుండేవారు. దానయ్యతో స్నేహం చెయ్యటం కొరివితో తల గోక్కోవటమే అనుకునేవారు కాని మనస్సుల్లో మాత్రం అతనిని గౌరవించేవారు.

ఇప్పుడు పరిస్థితులు మారినై, అతని నిజాయితీ యిక్కట్టు తెచ్చిపెట్టే పరిస్థితి యిప్పుడు లేదు. అందువల్ల గ్రామస్థులు బాహాటంగానే అతనిని గౌరవించేవారు.

ఇటు దానయ్య ఔదార్యాన్ని, అటు సోదర మహమ్మదీయుల సంకుచిత స్వభావాన్ని చవిచూచిన హుస్సేన్‌ఖాన్ మతం పేరుమీద జరిగిన అత్యాచారాలకు తాను సహాయం చేసినందుకు చివికిపోయాడు. కాని దానయ్య ప్రక్కన నడుస్తున్నంత సేపూ వింత సంతృప్తి ఒకటి అతనిని ఆవహించి సంతోషపరిచింది. "అక్కడ పార్వతిని హిందువులు హింసించారు. ఒక రసలి సాయిబు జాలి తలచాడు. ఇక్కడ తన తల్లిని మహమ్మదీయులు హింసించారు. ఒక హిందువు జాలి తలచి సంరక్షించాడు. ఎక్కడ వుంది మతం ? మానవుల మనస్సుల్లో లేదూ? కాకపోతే కొందరు దనవంతులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం మత ద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. తమబోటి అమాయకులు వాళ్ళ మాటలను నమ్మి ఘోరకృత్యాలకు దిగుతున్నారు" అన్నాడు దానయ్య ప్రక్కన నడుస్తూ హుస్సేన్‌ఖాన్.

అతని ఆలోచనల్లో అతను వుండగానే దానయ్య ఇల్లు దగ్గర పడింది.

ఇద్దరూ ఇంట్లోకి వెళ్ళారు. హుస్సేన్‌ఖాన్‌ని కూర్చోబెట్టి, లోపలకు వెళ్ళి అతని తల్లి విడిచివెళ్ళిన పెట్టె తీసుకువచ్చి ఇచ్చాడు దానయ్య.



"ఏమున్నదో నేనింతవరకు తెరచి చూడలేదు." అన్నాడు దానయ్య, పెట్టె తాళంచెవిని హుస్సేన్‌ఖాన్‌కి అందిస్తూ.

హుస్సేన్‌ఖాన్ అమిత ఆతురతతో పెట్టె తెరిచాడు, చూచాడు. అందులో పిల్లవాడికి సరిపోయే ఒక జలతారు టోపీ, ఒక జలతారు కోటూ వున్నాయ్. వాటిని చూడగానే అవి తన బాల్యంనాటి దుస్తులని గ్రహించాడు హుస్సేన్‌ఖాన్. తన తల్లి వాటిని ఇంత జాగ్రత్తగా అట్టి పెట్టిందని అతనికి తెలియదు. ఎందుకు అట్టిపెట్టింది ?

ఈ ప్రశ్నకు సమాధానంగా, "భాయీ అప్పుడప్పుడు ఈ పెట్టె తెరిచి చూస్తూ వుండేది అమ్మ. అలా చూచినప్పుడూ, ఆమె కళ్ళు చెమ్మగిల్లేవి–ఎందుకో అప్పుడు నాకు అర్థమయ్యేది కాదు. ఈ దుస్తులను చూచి నిన్ను జ్ఞాపకం చేసుకొనేది కాబోలు, లేక పోతే నీ బాల్యాన్ని జ్ఞాపకం చేసుకునేదో!" అన్నాడు దానయ్య.

ఆ దుస్తుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు హుస్సేన్‌ఖాన్. ఆ దుస్తులను ధరించిన పిల్లవాణ్ణి వూహించుకున్నాడు. ఎంత అమాయకంగా వున్నాడా పిల్లవాడు. ఆ పిల్లవాని లేత పెదమల మీద చిరునవ్వు తాండవిస్తూ వుంది. ఉంగరాలు తిరిగిన జుట్టు–నుదురు మీద పడి గాలికి నాట్యం చేస్తూ వుంది. శరీరం పలచగా వుంది. మంచు తెమ్మెరలాగు చల్లగా వుంది. కళ్ళు ఎంత నిర్మలంగా స్వచ్ఛంగా వున్నాయ్!

అలా ఊహిస్తున్న హుస్సేన్‌ఖాన్‌కి అకస్మాత్తుగా ఒక భావం స్ఫురించింది. తనలో ఎప్పుడూ తన పసితనాన్నే వూహించుకునేదా తన తల్లి? అలా ఊహించుకో బట్టే తనను ఇన్నాళ్ళు సహించి ఉంటుంది. తన ప్రేమను చెదరకుండా ఉంచుకో గలిగి వుంటుంది–లేక పోతే ఇన్ని ఘోరకృత్యాలను చేసిన తనను ఎలా ప్రేమించ గలిగి వుంటుంది? ఈ పెద్దవాని తనను ఆమె తన కుమారుడిగా చూచి ఉండదు. ఆమె కుమారుడు ఈ దుస్తులను ధరించిన పసివాడే–ఎప్పుడు తనను చూచినా ఈ పసివాణ్ణి చూసేది. ఎప్పుడు తలచుకున్నా ఆమెకు యీ పసివాడే కనుపించేవాడు. అప్పుడతనికి అర్థమయింది. తను పెరిగి చేసిన పనులకు తన తల్లి హృదయం ఎంత దగ్ధమయిందో.

వెళ్ళిపోతూ ఈ దుస్తులను తనకు అప్ప జెప్పి వెళ్ళింది తల్లి. ఎందుకు? తాను ప్రేమించిన పసివాణ్ణి తనకు అప్పగించి వెళ్ళిందా? ఆ పిల్లవాణ్ణి జాగ్రత్తగా సాకమనా ఆమె ఆదేశం? వెంటనే మరొక

భావం అతని మనస్సులో తళుక్కున మెరిసింది.

అమ్మ తనను తన చిన్ననాటి రోజులు స్ఫురింపకి తెచ్చుకో మంది. తన చిన్నతనం ఎంత మధుర మైంది! ఆనాటి తన మనస్సుకి మరకలు లేవు. ఆ నాటి తన మనసులో అసలు లేవు. మనుష్యులనూ మనస్సు లనూ ముక్కల క్రింద విభజించిన పెద్ద పెద్ద భావాల, సిద్ధాంతాలూ లేవు. ఇవన్నీ వయస్సుతో బాటు వచ్చినవే. అమ్మకు ఇవి ఇష్టం లేవు అనుకున్నాడు హుస్సేన్ ఖాన్.

వెంటనే అమ్మ నన్ను వీటిని మరిచి పొమ్మంటున్నది. అను కున్నాడు.

వెనువెంటనే, చిన్నప్పుడు బ్రతికినంత నిష్కల్మషంగా, 'నిర్దుష్టంగా బ్రతక మంటూ వుంది.' అనుకున్నాడు.

దుస్తులను పట్టుకున్న అతని చేతులు వణికినై. శరీరం మీద చెమట కుండ పోత పోసింది. జలదరిస్తున్న పెదవులను ఆపలేక పోయాడు. తడ బడుతున్న మాటలకు కూర్చలేక పోయాడు. దడ దడ లాడుతున్న గుండెలను నిగ్రహించు కోలేక పోయాడు. అతని శరీరం అతనికే ఒక పర్వతం అంత భార మైంది.

ప్రబల ప్రయత్నంమీద వొక మూలుగు "దానయ్యభాయీ" అని పిలిచాడు.

"ఏం భాయీ?" అని పలికాడు దానయ్య.

"వొకసారి అమ్మను చూడాలని వుంది."

ఈ కోర్కెకు ఉలిక్కిపడ్డాడు దానయ్య. మరుక్షణం అతనికి అర్థమయింది. హుస్సేన్‌కి తన తల్లి సమాధి చూడాలని వుంది.

"అలాగే భాయీ!" అన్నాడు.

హుస్సేన్ ఖాన్ తల్లి సమాధి దానయ్య మామిడి తోటలోవుంది. ఆ మామిడితోట అతని యింటిని ఆనుకునేవుంది. అందరికీ సంబంధించిన శ్మశానంలో ఆమెను ఖననం చెయ్యటం ఇష్టం లేక తన తోటలోనే ఆమెను సమాధిచేయించాడు దానయ్య.

వారు తోటలోకి వెళ్ళేటప్పటికి చంద్రుడు అప్పుడప్పుడే మబ్బు లను తొలిగించుకొని బయటకు వస్తున్నాడు. దూరంగా తోటలో వొకమూల చిన్న కట్టడం ఒకటి తళ తళా మెరిసిపోతూ కనిపించింది హుస్సేన్ ఖాన్‌కి. అదే తన తల్లి సమాధి, అని గ్రహించాడు. ఇక అతనికి మరో వస్తువు కనిపించలేదు. ప్రక్కన నడుస్తున్న దానయ్యను కూడా మరచిపోయాడు. అయస్కాంతంవల్ల ఆకర్షించబడినట్లు గబగబ అడుగులు వేసుకుంటూ ఆ సమాధి వైపుకి నడిచాడు.

దానిముందు మోకరించి "అమ్మా! అమ్మా!" అని ఆక్రో శించాడు. "నీ బిడ్డనమ్మా నీ ఒడిలో పెరిగిన బిడ్డను. నీ స్తన్య పానంతో పెరిగిన బిడ్డను. నీ చల్లని చేతుల స్పర్శతో పెరిగిన బిడ్డను. అమ్మా! నన్ను క్షమించానని చెప్పు. నన్ను నీ ఒడిలోకి తీసుకో" అన్నాడు తల్లికి సమాధికి సాష్టాంగపడి.

నిజంగా తన తల్లి చేతుల్లో, పసివాడినై నాననే అనుకున్నాడు. హుస్సేన్ ఖాన్. తన తల్లి తన చేతుల్లోకి తీసుకుని లాలిస్తూ వుందనే అను కున్నాడు. జోకొట్టి నిద్రపుచ్చుతూ వుందనే అనుకున్నాడు. తల్లిదాచి వుంచిన దుస్తులు వేసుకున్న పసివాడు తానే అనుకున్నాడు. ఆడుకొని తిరిగివచ్చిన తనకు నీళ్ళుపోసి దుస్తులను తనకు తల్లే తొడిగింది....

"బేటా!" అన్నది.

"ఏమమ్మా?" అని అడిగాడు పిల్లవాడు.

"ఇతరుల జోలికి వెళ్ళకు, ఇతరులతో తగాదాలు పెట్టుకోకు."

"నాకేం పనమ్మా తగాదా పెట్టుకోటానికి?"

"చేతనైతే ఇతరులకు సహాయం చేయి బేటా! లేకపోతే కనీసం వూరుకోనైనా వూరుకో."

"అట్లాగేనమ్మా"

"నా వరాల తండ్రి" అని కౌగిలిలోకి తీసుకుంది తల్లి, "నన్ను విడిచిపెట్టకమ్మా. నన్ను నమ్మి నీ ఒడిలో నుంచి బయటకు పంపకు" అని గొణిగాడు హుస్సేన్ ఖాన్.

తల్లి సమాధి ముందు కట్టెవలె పడివున్న అతని శరీరం ఒక్కసారి జలదరించింది. అంతలో మామూలు అయింది.

చంద్రుడు మబ్బుతెరలను చీల్చుకొని బయటకువచ్చి ప్రకాశిస్తు న్నాడు. దూరవు పొలం నుంచి తిరిగివస్తున్న ఎడ్ల మెడలో గంటలు మ్రోగుతున్నాయి. అవి దేవాలయంలోని గంటలవలె వినిపించినై -ఒక ముసల్మాను భక్తుడు మసీదులో నిలబడి 'అల్లా' అని పెద్దగా కేకవేసి భగ వంతుణ్ణి పిలుస్తున్నాడు. ఆ కేక తల్లి గోవునుచూచి 'అంబా' అని అర చిన లేగదూడ అరుపువలే వినిపించింది....ఎక్కడనుంచో బతకమ్మ పాట వినిపిస్తూ వుంది.

